

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

12 పేజీలు, గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

మైనంపల్లి డబ్బు మైనాన్ని ఓట్లతో కరిగించండి

- మల్కాజిగిరి హైదరాబాద్‌కు గుండెకాయ
- రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

వార్త మెయిన్ పేజీలో...

ఆర్భాటాలు లేకుండా మంత్రి మల్లారెడ్డి నామినేషన్

- సమాచార లోపమా.. ఎన్నికల ఖర్చు కోసమా..?
- ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం : మంత్రి మల్లారెడ్డి

7 లో..

చార్మినార్ సీటుపై వీడని సస్పెన్స్

బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ కసరత్తు



నవతెలంగాణ - సిటీ బ్యూరో

హస్తం పార్టీలో చార్మినార్ అసెంబ్లీ సీటుపై సస్పెన్స్ వీడడం లేదు. గ్రేటర్ పరిధిలో చార్మినార్ నియోజకవర్గం మినహా మిగిలిన స్థానాలకు అభ్యర్థులు ఇప్పటికే ఖరారయ్యారైన విషయం తెలిసిందే. అందులో సగానికి పైగా అభ్యర్థులకు పార్టీ బీ ఫామ్‌లు సైతం అందజేసింది. అయితే చార్మినార్ అసెంబ్లీ స్థానాన్ని మాత్రం పెండింగ్‌లో పెట్టిం ది. వాస్తవంగా ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన పాతబస్తీకి చెందిన అలీ మస్కతిని చార్మినార్ నుంచి పోటీ చేయా లని సూచించింది. అయితే అందుకు అలీ మస్కతి అంతగా ఆసక్తి చూపించడం లేదని సమాచారం. మరోవైపు ఎంఐఎం పార్టీ రిటైర్మెంట్ ప్రకటిం చడంతో అసంతృప్తితో రగలిపోతున్న సిట్టింగ్ ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్‌తో సంప్రదింపులు ప్రారంభించింది. కాంగ్రెస్‌లో చేరితే కుటుంబంలో తండ్రి కొడుకులకు ఇద్దరికి చార్మినార్, యాకు త్‌పురా అసెంబ్లీ సీట్లు కేటాయిస్తామని ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే ముంతాజ్ ఖాన్ మజ్లిస్ టికెట్ ప్రకటించే వరకు వేచి చూసే ధోరణిలో కాంగ్రెస్ పార్టీకి కొంత సమయం అడిగినట్టు సమాచారం. రెండు రోజుల క్రితం మజ్లిస్ పార్టీ చార్మినార్ అసెంబ్లీ స్థానానికి మాజీ మేయర్ జుల్ఫీకర్ అలీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. దీంతో ముంతాజ్ ఖాన్ రాజకీయ భవిషత్తు కోసం తాడో పేడో కోసం ఒక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో తన కుటుంబ సభ్యులపై పోలీసుల వేధింపులు కంగుతినిపించాయి. పోలీసులు పాత కేసులు బయటకు తీస్తుండటంతో రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోలేపోతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ చార్మినార్ నుంచి బలమైన అభ్యర్థిని రంగంలో దింపేందుకు కసరత్తు చేస్తోంది. ఇవ్వాలో.. రేపు అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.



అట్టహాసంగా దానం నాగేందర్ నామినేషన్

5 లో..

స్వయం కృషితో ఎదగడమే నాయకత్వ లక్షణం

కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఆచార్య జి. యాదగిరి



నవతెలంగాణ - ధూల్ పేట్

స్వయం కృషితో ఎదగటమే నాయకత్వ లక్షణమని కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాల కులు ఆచార్య జి. యాదగిరి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, హార్ట్ ఫుల్నెస్ సంస్థ కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న 'జీవన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు' శిక్షణా కార్యక్రమ ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వ కళాశాలలకు వచ్చే విద్యార్థులు ఎవరికీ తీసిపోరని, తగిన మార్గదర్శనం అందిస్తే అత్యున్నతంగా రాణించగలరన్నారు. వారి కోసం కళాశాల విద్యాశాఖ వివిధ కార్యక్రమాలను రూపొందిస్తున్నదని అన్నారు. ఎప్పుడూ ఆశావాహ దృక్పథాన్ని విడిచి పెట్టకుండా, తనను తాను తీర్చిదిద్దుకుని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకో వడమే నాయకుడి లక్షణమని అన్నారు సంయుక్త సంచాలకులు ఆచార్య రాజేందర్ సింగ్ మాట్లాడుతూ.. సిటీ కళాశాలలో విద్యార్థిగా ఉండటం ఒక మంచి అనుభవమన్నారు. అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో భావోద్వేగాల నిర్వహణను మెరుగు పరిచి వ్యక్తిగత, సామాజిక బాధ్యతలను తెలియజెప్పేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. విప్లవ దత్ శుక్లా, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్.జయ, డాక్టర్. నాగరాజు, డాక్టర్. కీర్తిచంద్ర, డాక్టర్. సుదక్షణ, డాక్టర్. తిరుపతి, సంస్థ తరఫున డాక్టర్. మల్లిక, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 76.. మేడ్చల్‌లో 41

- కొనసాగుతున్న నామినేషన్ల పర్వం
- ఐదో రోజు నామినేషన్లు వేసిన పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. బుధవారం ఐదో రోజు పలువురు ప్రముఖులు నామినేషన్లు దాఖలు చేశారు. హైదరాబాద్ జిల్లాలో బుధవారం 76 మంది నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం 41 నామి నేషన్లు దాఖలైనట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రశాం తంగా ముగిసిందని చెప్పారు. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 73 నామినేషన్లు దాఖలైనట్టు తెలిపారు.

రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి మల్లారెడ్డి బుధవారం కీసర ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఇక డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్. సికింద్రాబాద్ నియోజక వర్గ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం సికింద్రాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కలిసి తన నామినేషన్ పత్రాన్ని అందించారు. అలాగే కాంగ్రెస్ సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థి అదం సంతోష్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయానికి వెళ్లి రెండు నామినేషన్లను వేశారు. ఇక బీజేపీ నుంచి సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి మర్రి శశిధర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి అంబర్‌పేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిన్‌రెడ్డిలు నామినేషన్‌లు దాఖలు చేశారు. ఇక కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఉస్మాన్ బిన్ మహమ్మద్ అల్ హజ్రి కార్వాన్ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

భారీగా నగదు పట్టివేత

- ఎల్‌బీ నగర్ లో 2.90 లక్షలు.. హయత్‌నగర్‌లో 17.30 లక్షలు

నవతెలంగాణ-హయత్‌నగర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎల్‌బీనగర్ పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీల్లో భాగంగా బుధవారం గుర్రం నరేందర్ నుంచి రూ. 2.90లక్షల నగదును పట్టుకున్నారు. అలాగే హాయత్ నగర్ లో నండూరి కోటయ్య అనే వ్యక్తి నుంచి 17.30లక్షల రూపాయలను పట్టుకుని సీజ్ చేసి కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మతోన్మాద, అవినీతి రాజకీయాలను ఒడించండి



- సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి. టి.మహేందర్

3 లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

32 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేందుకు సమావేశం హర్షణీయం

- వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప

నవతెలంగాణ-హిమాయత్ నగర్

32 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఎల్బీస్టేడియంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం హర్షణీయమని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానితో తెలంగాణ రాష్ట్రంలోని 32 కులాల ప్రతినిధులతో పాటు తాను పాల్గొన్నట్లు తెలిపారు. వెన్న ఈశ్వరప్ప తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వీరశైవ లింగాయత్ లింగ బలిజలతో పాటు



మిగతా 32 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చా లని విన్నవించినట్లు తెలిపారు. మోడీ వెంటనే స్పందించి, అతి త్వరలో కేంద్ర క్యాబినెట్‌లో ఆమోదించి కేంద్ర ఓబీసీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ అవినీతిని పాతరేద్దాం

- కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోలేరు
- కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిన్ రెడ్డి

నవ తెలంగాణ-అంబర్‌పేట:

రాష్ట్రంలో కాంగ్రెస్‌లో గాలి వీస్తోందని, సీఎం కేసీఆర్ కుటుంబ పాలన అంతం కావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రోహిన్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్ పరిధిలోని రత్నగర్ హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంబర్‌పేట ఎమ్మార్వో ఆఫీస్ వరకు సుమారు పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పదేళ్లలో అబద్ధపు హామీలు మాయమాటలతోనే ప్రజలను మభ్యపెట్టాడని విమర్శించాడు. ఇప్పుడు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ముందుకు సాగుతానని రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలను తప్పుదోపరిచిన యని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంబర్‌పేట ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపిసారనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎంపీ వి హెచ్ హనుమంత రావుతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్ లక్ష్మణ్ యాదవ్, లక్ పతి యాదగిరి గౌడ్, శంబుల శ్రీకాంత్ గౌడ్, మాజి కార్పొరేటర్లు జ్ఞానేశ్వర్ గౌడ్, నారాయణస్వామి, నాయకులు పోలినేని రామ్మోహన్ రావు, చెంగలి సుధాకర్, వెంకట్, అనిల్, నాయకులు పాల్గొన్నారు.



'ప్రాచీన విలువలను కాపాడేందుకు టీటీడీ పాలకమండలి కట్టుబడి పని చేస్తుంది'

- టీటీడీ బోర్డు చైర్మెన్ బి.కరుణాకర్ రెడ్డి
- టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడిగా డీవీఆర్ కె.ప్రసాద్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రాచీన విలువలను, సనతాన ధర్మ పరిరక్షణకు, వేద సంప్రదాయాలను కాపాడుకునేందుకు టీటీడీ పాలక మండలి కట్టుబడి పని చేస్తుందని టీటీడీ బోర్డు చైర్మన్ బి.కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం హిమాయత్ నగర్ లోని టీటీడీ దేవస్థానంలో హిమాయత్ నగర్ టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ నూతన అధ్యక్షుడిగా డీవీఆర్ కె.ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బి.కరుణాకర్ రెడ్డి డివిఆర్ కె. ప్రసాద్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన నగరాల్లో ఉన్న ఆలయాలకు లోకల్ అడ్వైజరీ కమిటీలను వేసి ఆలయాలను అభివృద్ధి పథంలో నడిపించేలా కృషి చేస్తున్నామన్నారు. గడిచిన నాలుగేళ్ళలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా సుమారు 2,500లకు పైగా ఆలయాలను నిర్మించడంతో పాటు కొన్నింటిని పునర్నిర్మించినట్లు ఆయన తెలిపారు. వేద సంస్కృతిని కాపాడటంతో పాటు వేద విద్యార్థుల ఆర్థిక స్థితిగతులు బాగుపడేలా ఎప్పటికప్పుడు టీటీడీ అనుబంధ విశ్వ విద్యాలయాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు టీటీడీ ఆధ్వర్యంలోని హిందూ ధర్మ



ప్రచార పరిషత్ ద్వారా నిత్యం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో వాటిని మరింతగా పెంచుతామని చెప్పారు. రెండేళ్ల పాటు ఈ పదవీ బాధ్యతలు కొనసాగుతాయని, హిమయత్ నగర్‌తో పాటు నగరంలోని ఆలయాల బాధ్యత ఇందులో ఉంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన లోకల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు డివిఆర్ కె.ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని కేటాయించినం దుకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, టీటీడీ బోర్డు చైర్మన్ బి.కరుణాకర్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ తో పాటు నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

- అంజన్‌కుమార్ యాదవ్ భారీ ర్యాలీతో నామినేషన్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అశేష జనవాహినితో ర్యాలీగా వెళ్లి ముషీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వారానే సుస్థిర అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తుందని, బీఆర్ఎస్ పాలనలో పైనుండి కిందిస్థాయి వరకు నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని ప్రభుత్వ పథకాలను పార్టీ కార్యకర్తలకు అమ్ముకున్నారని ఆరోపించారు.. కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చే బాధ్యత ప్రజలదే అని, నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్



కుమార్ యాదవ్ టిల్లు యాదవ్, కల్పన యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

రూ. 3,51,65,450 నగదు సీజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా బుధవారం రూ. 1,00000 నగదును సీజ్ చేయగా ఇప్పటివరకు రూ. 3,51,65,450 నగదును సీజ్ చేశారు. పోలీసుల తనిఖీల్లో సైతం బుధవారం రూ. 1,13,451 సీజ్ చేయగా ఇప్పటివరకు 48,89,70, 332నగదును సీజ్ చేశారు. ఇప్పటివరకు 628 నమోదు చేయగా, 4,561 ఆయుధాలను సేకరించారు. 939 కేసులు నమోదయ్యాయి. 2,483 బైండోవర్లు, 2110 నాన్ బెయిలబుల్ వారంట్‌లను నమోదు చేశారు. మొత్తం 5,598 వాల్ రైటింగ్ తొలిగించగా, 84,273 పోస్టర్, 29,383 బ్యానర్లు, 1239 వాల్ రైటింగ్ తొలిగించారు. ఎక్సైజ్ శాఖ ద్వారా బుధవారం నాడు 115 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేయడమైనది.

బుధవారం ఒక్కరోజే : ఎస్.ఎస్.టిటిమ్స్ రూ.7,50000 లక్ష నగదును గోషామహల్ నియోజకవర్గం బొగ్గులకుంట సీజ్ చేయగా, కార్వన్ నియోజకవర్గంలో టిప్పు ఖాన్ బ్రిడ్జి క్రాస్ రోడ్ రూ. 1,00000 సీజ్ చేశారు. మొత్తం రూ. 8,50000 నగదును సీజ్ చేశారు. ఇదిలా వుండగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద 4 కేసులు నమోదు కాగా, మలక్ పేట్ 3, జూబ్లీహిల్స్1 సంబంధిత పార్టీ ప్రతినిధులపై కేసులు నమోదుకు చర్యలు తీసుకున్నారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- కేంద్ర సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం
- మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్

నవ తెలంగాణ-అంబర్‌పేట:



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్ అన్నారు. బుధవారం గోల్నాక డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ జైస్వాల్ గార్డెన్, తులసి నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటి పాదయాత్ర నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రాష్ట్ర ప్రజలు బిజేపీ వైపు చూస్తున్నారని కేంద్ర ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ లీడర్లు తమ పథకాలుగా చెప్పుకుంటున్నారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. సీఎం కేసీఆర్‌ను ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. తనను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన ప్రజలను కోరారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను నిరంతరం ప్రజల మధ్య ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మూల రవీందర్ గౌడ్, నాయకులు చంద్రకాంత్ యాదవ్, కాజా, లక్ష్మణ్, తిరుపతి గుప్తా, కోడేరు సురేష్, శ్రీధర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఇండియన్ బ్యూటీ ఐకాన్ అవార్డ్స్ పంపిణీ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఎస్ ఇన్నోవేషన్స్ నిర్వహించిన ఇండియన్ బ్యూటీ ఐకాన్ అవార్డ్స్ కి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్ జోరియన్ మేకప్ స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ జోరియన్, అజయ్ మిశ్రా, మహేష్ వాలంకి, నందిని బ్యూటీ ప్రొడక్ట్స్ డైరెక్టర్, ప్రియా రెడ్డి, సాగర్ శర్మ, లోబో, ఉప్పల బాలు, సుధా జైన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న 30 మంది ప్రత్యేక అవార్డులు ఆంధ్ర, తెలంగాణలో కలిపి 500 మంది మేకప్ ఆర్టిస్టులకు అవార్డులతో, సర్టిఫికెట్స్ అందించారు.

అభివృద్ధికి ప్రతీ ఒక్కరు అండగా నిలవాలి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి అండగా నిలవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట్ల రామకృష్ణ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం కల్పిస్తే మరింత



అభివృద్ధి ముందుకు తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్ర బోలు నరసింహారెడ్డి, మోర శ్రీరాములు ముదిరాజ్, పులిజాల గెల్వయ్య, చంద్రమోహన్, మహేందర్ రెడ్డి, సంతోష్, సునీల్, తదితర పాల్గొన్నారు.

అట్టహాసంగా దానం నాగేందర్ నామినేషన్




నవతెలంగాణ-బంజారా హిల్స్

బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ బుధవారం ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో రెండు నామినేషన్‌లు దాఖలు చేశారు. అంతకుముందు శరత్ బాత్ లైబ్రరీ బడా గణేష్ చౌరస్తా నుంచి రైల్వే గేట్ మీదుగా అట్టహాసంగా భారీ జన సంద్రతతోర్యాలీగా వెళ్లారు. ఆయన వెంటన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్సీ ప్రభాకర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, నియోజకవర్గంలోని నలుగురు కార్పొరేటర్లు ఉన్నారు.

మతోన్మాద, అవినీతి రాజకీయాలను ఓడించండి

- **సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి టి.మహేందర్**



నవతెలంగాణ-బేగంపేట్

మతోన్మాద, అవినీతి రాజకీయాలను ఓడించాలని సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి. టి.మహేందర్ పిలుపునిచ్చారు. చిలకల గూడలోని లేబర్ అడ్డా మీద సీఐటీయూ అధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను ముఖ్య అతిథిగా ఆయన హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్‌లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్నా కార్మికులకు ఎలాంటి న్యాయం చెయ్యలేదని అన్నారు. భవన కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు, మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల,ప్రజా ,కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నదని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచే విధంగా తన విధానాలను అమలు చేస్తున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగ నమ్ముతున్నదని నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో చేస్తున్నదని అన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పీఎఫ్, పెన్షన్ నిధులను ప్రయివేటు ఇన్సూరెన్స్ న్యాచురల్ ఫండ్ సంస్థలకు అప్పచెప్పుతున్నదని అన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడిందన్నారు. పారిశ్రామిక సంబంధాల బిల్లు చట్టంతో సమ్మెకును కాలరాస్తోందని చెప్పారు. అలాగే తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నదని... కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెరిగి దోపిడీకి హద్దే లేకుండా పోతుందని అన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్లతో బానిసత్వంలోకి నెట్టేటువంటి ప్రమాదం ఉందన్నారు. నిత్యావసర ధరలు రోజురోజుకు పెరుగుతున్నా కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం దుర్మార్గమని అన్నారు.

ప్రజల సమస్యలను రోజురోజుకు తీవ్రతరం చేస్తూ మళ్ళీ అధికారంలోకి రావాలని ఉవ్విళ్ళు ఊరుతోందని మండిపడ్డారు. బీజేపీని మళ్ళీ అధికారంలోకి రాకుండా చేయకపోతే పేదలు మరింత పేదలుగా కార్మిక వర్గం బానిసత్వంలో వెళ్లేటువంటి ప్రమాదం ఉందని, అధికారంలో రాకుండా ఓడించాలని పిలుపునిచ్చారు. నాయకులు మధు,ఏళ్లస్వామి, పాష, కృష్ణ, రా జు, రవి, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తా

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నుండి బీజేపీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు బీజేపీ సీనియర్ నేత బండపల్లి. సతీష్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను నమ్ముకొని పార్టీలో ఉన్నవారికి అనేక అవమానాలు జరిగినప్పటికీ సహనాన్ని ఎప్పుడు కోల్పోలేదన్నారు. కోవిడ్ సమయంలో కూడా తన సొంత నిధులు వెచ్చించి కార్యకర్తలకు, ప్రజలకు సేవా సహాయక కార్యక్రమాలు చేశానన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఓడిపోయినా అదే వ్యక్తికి మళ్ళీ సికింద్రాబాద్ టికెట్ కేటాయించడం పట్ల పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయని చెప్పారు. బీజేపీకి చెడ్డ పేరు రావద్దని ఉద్దేశంతో ఇప్పటి వరకు సహనంతో ఉన్నామని.. కానీ ఇప్పటికీ నోరు తెరవకపోతే తమ ఉనికికే ప్రమాదం వచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు. మిత్రులు, శ్రేయోభిలాషులు, సహచర నాయకుల సూచనలు తన అత్మ ప్రబోదనుసారం సికింద్రాబాద్ నుంచి బీజేపీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. తనకు ఇప్పటికీ, ఎప్పటికీ ఆదర్శం ప్రధాని నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా అని పేర్కొన్నారు. అభ్యర్థిగా గెలిచిన వెంటనే బీజేపీలోకి వెళతానని, మోడీ, అమిత్ షా లకు తన విజయాన్ని అంకితం చేస్తానని స్పష్టం చేశారు.



ప్రజల మనసును గెలుచుకున్న పార్టీ బీఆర్ఎస్

- **మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

నవతెలంగాణ-బేగంపేట్

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల మనసును గెలుచుకున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసం వద్ద పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యధిక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని చెప్పారు. పేదింటి ఆడపడుచు పెండ్లికి ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం, వద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పంపిణీ, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలతో దేశానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. బేగంపేటకు చెందిన నాని ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు అన్వర్, హమీద్, ఫయాజ్, రఘు, బన్సీలాల్ పేటకు చెందిన మనీష్ ఆధ్వర్యంలో సాయినాథ్, సుభాని, సాయి సాగర్, కృష్ణ మరో 10 మంది బీఆర్ఎస్‌లో చేరారు.

నామినేషన్ దాఖలు చేసిన మర్రి శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-బేగంపేట



సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థిగా మర్రి శశిధర్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ శ్రేణులు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయం సమీపంలోని కోర్ట్ కాంప్లెక్స్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకొని మర్రి శశిధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మహంకాళి జిల్లా బీజేపీ పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్యే విశ్వనాథ్, మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, కార్పొరేటర్లు కేతినేని సరళ చీర సుచిత్ర కొంతం దీపికలతో కలిసి వెళ్లి శశిధర్ రెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం శశిధర్ రెడ్డి మహంకాళి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అమ్మవారికి 151 కొబ్బరికాయలు కొట్టారు.

నేడే నామినేషన్ వేయనున్న మంత్రి తలసాని

నవతెలంగాణ-బేగంపేట్



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం బీఆర్ఎస్ సనత్ నగర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 9 గంటలకు వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద తన తల్లి లలితా బాయి ఆశీర్వాదం పొంది.. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి బైబిల్ హౌస్ సమీపంలోని జబ్బార్ కాంప్లెక్స్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి 9.30 గంటలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా సిటీ లైట్ హెూటల్, బాటా, ప్యాట్నీ, హరిహర కళా భవన్ మీదుగా నార్త్ జోన్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయానికి చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అభ్యరి శ్రీనివాస్ యాదవ్ నామినేషన్ పత్రాలను అందజేస్తారు.



సికింద్రాబాద్‌లో లోకల్ వర్సెస్ నాన్ లోకల్

- **కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ కుమార్**

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గంలో లోకల్ నాన్‌లోకల్ మధ్యనే పోటీ అని కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ అన్నారు. ఆదివారం సంతోష్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మన ఇంటి సమస్యలను మనమే పరిష్కారం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ గెలిచే మొదటి స్థానం సికింద్రాబాద్ నియోజకవర్గం అనిపేర్కొన్నారు. 30 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న తనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఇచ్చిన హామీలను ప్రజలు నిలదీయడంతో ఆయన వెనక్కి తగ్గారని చెప్పారు. బీజేపీలో అసంతృప్తి చెలరేగుతున్నదని ఈ రెండు అంశాలు తనకు కలిసి వస్తాయని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర నాయకులు రేవంత్ రెడ్డి,ఉత్తమ్‌కుమార్ రెడ్డి,మాజీ సీఎం చౌహన్, మాజీ కేంద్రమంత్రి సల్మాన్ ఖుషి పాల్గొంటారని స్పష్టం చేశారు. ఇప్పటికే సికింద్రాబాద్ నియోజకవర్గం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సర్వే చేయించారని, స్థానికంగా తాను సర్వే చేయించుకోవడంతో కాంగ్రెస్‌కే విజయానికే ప్రజలు మొగ్గు చూపినట్టు తేలిందని వివరించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



అవినీతి ప్రభుత్వాన్ని పడగొడదాం

- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా కోట నీలిమ**

నవతెలంగాణ-బేగంపేట్

ఎన్నికల సంగ్రామంలో బలంగా నిలబడదామని.. ఈ అవినీతి ప్రభుత్వాన్ని పడగొడదా మని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా కోట నీలిమ అన్నారు. అమీర్ పేట్ డివిజన్‌లోని కుమ్మర్ బస్తీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా కోట నీలిమ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ నాయకులు నీలిమకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండా స్థూపాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తాను మాటల మనిషిని కాదు చేతల మనిషిని అన్నారు. అందరిలా మాటలు చెప్పి మోసగించడం చేతకా దన్నారు. తనని నమ్మి ఓటు వేస్తే వేసిన ప్రతీ ఓటుకు జవాబు దారి వహిస్తానని. రాష్ట్రమంతటా మరీ ముఖ్యంగా సనత్ నగర్ లో కాంగ్రెస్ పవనాలు బలంగా వీస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అనే ప్రజా తుఫానులో బీఆర్ఎస్ డిపాజిట్లు గల్లంతు కానున్నాయని ఆమె ధీమా వ్యక్తంచేశారు. బీజేపీకీ ఓటు వేసినా బీ.ఆర్.ఎస్ కు ఓటు వేసిన ఒకటేనని.. ఆలోచించి ఓటు వేసి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకుందామన్నారు. ఈ సందర్భంగా నీలిమ మీద అభిమానంతో కాంగ్రెస్ అభిమాని శ్రీకాంత్ యాదవ్ పాడిన ఒక ఉత్సాహవంతమైన గీతాన్ని నీలిమ విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, ప్రజలు జోరు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా నీలిమ అడుగులో అడుగు వేసారు. కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎమ్మెల్యే రూబీ మనోహర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | నవంబర్ 09 2023 | www.navatelangana.com

నామినేషన్ దాఖలు చేసిన పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్. సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సికింద్రాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కలిసి మధ్యాహ్నం తన నామినేషన్ పత్రాన్ని అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేశామని అన్నారు. ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహిస్తున్నానని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో తనకు మంచి ఆదరణ లభిస్తోందని, తిరుగులేని ఆధిక్యతతో విజయం సాధించడం ఖాయమని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలే అభ్యర్థులకు శ్రీరామ రక్ష



నవతెలంగాణ-ఓయూ

కేసిఆర్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు శ్రీరామ రక్ష పునాదులు, వేస్తాయని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీలలో వణుకు మొదలైందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ బీ ఆర్ ఎస్ పార్టీ కి మద్దతు గా ఉన్నారని మరల తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



లక్ష్య సాధనకు ప్రణాళికా బద్ధంగా శ్రమించాలి

- ఆర్ట్స్ కళాశాల ఇండక్షన్ కార్యక్రమంలో వక్తల పిలుపు

నవతెలంగాణ-ఓయూ

లక్ష్య స్థాధనకు ప్రణాళికా బద్ధంగా శ్రమించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఓయూ ఆర్ట్స్ కళాశాలలో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు రూమ్ నెంబర్ 57లో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.చింత. గణేష్ అధ్యక్షతన ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓఎస్డీ ప్రో. రెడ్యానాయక్ హాజరై ప్రసంగిస్తూ ఈ విద్యా సంవత్సరం నుంచి రాబోయే నూతన సంస్కరణలను వివరించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. గణేష్ మాట్లాడుతూ ఉన్నతమైన మానవతా విలువలు అలవర్చుకోవటం విశ్వవిద్యాలయ ప్రంగాణంలో జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు అకాడమిక్ చదువుతోపాటు, విజ్ఞానం, మానవత్వం ,సామాజిక దృక్పథం అలవరుచుకొని ఉన్నత శిఖరాల ఎదగాలన్నారు. వివిధ విభాగాల అధిపతులు మాట్లా డారు. చివరిలో నూతనంగా చేరిన విద్యార్థులు అత్యంత ఉత్సాహభరితంగా వారి ఓయూ తొలి పరిచయాన్ని పంచుకున్నారు. ఆర్ట్స్ డీన్ ప్రొ.మురళీకష్ణ , సోషల్ సైన్సెస్ డీన్ ప్రొ. అర్జున్ రావు, వైస్ ప్రిన్సిపల్స్ ప్రొ. అనుపమ, డాక్టర్ బాలునాయక్, స్టూడెంట్ అడ్వైజర్స్ డాక్టర్ కొండా నాగేశ్వర్, డాక్టర్ పి స్వాతి, ఇండక్షన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సీఎస్ స్వాతి, వివిధ విభాగాల హెచ్వోడీలు , బిఓఎస్లు, అధ్యాపకులు, నూతన విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను ఓడించాలని కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఓయూ

విద్యార్థుల, ప్రజా వ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట విద్యార్థులు కరపత్రాలు ఆవిష్కరించారు. గంగవ్వతో డబ్బులిచ్చి పబ్లిసిటీ ప్రోగ్రామ్స్ చేయడం కాదు దమ్ముంటే ఓయూకి వచ్చి విద్యార్థులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎం చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. విద్యార్థి నేత ఆజాద్, ,శ్రీహరి ముత్తన్న, సోమయ్య ,గణపతి, రాంబాబు, నర్సన్న, సత్యనారాయణ, రాంబాబు, శ్రవణ్, గణేష్, అనిత , పాల్గొన్నారు.

మోడీని కలిసిన కొన్నే సంపత్



నవతెలంగాణ-ఓయూ

బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ కొన్నే సంపత్‌కు బీజేపీ పార్టీలో అరుదైన గౌరవం దక్కింది. దేశ ప్రధాని మోడీతో మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 రాష్ట్రాలలో 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ కేటగిరీ లో ఉన్నారని.. మిగతా రాష్టలలో బీసీ,ఓసి లలో ఉన్నారు కనుక మిగతా రాష్టలలోని రజక దోభీ సమాజాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రధానిని కోరారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రజకులు రాజకీయంగా వెనుక బాటుకు అణిచివేతకు గురవుతున్నారన్నారు. రాష్టంతో పాటు దేశ రాజకీయాలలో రజకులకు నామినేటెడ్ పదవుల ఇచ్చి రాజకీయంగా ప్రోత్సాహించాలన్నారు. ప్రధాన మంత్రి సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు.

ఏ పార్టీ గెలిచినా మాదిగలకు ఒరిగేదేమీ లేదు

- మందకృష్ణ మాదిగ
- మాదిగ ఉప కులాల విద్యార్థుల, ప్రొఫెసర్ల సన్నాహక సదస్సు..



నవతెలంగాణ-ఓయూ

ఈనెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతానికి ఓయూ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 57లో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ అధ్యక్షతన మాదిగ, ఉప కులాల విద్యార్థులు, స్కాలర్స్, ప్రొఫెసర్ల సన్నాహక సదస్సు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మందకష్ణ మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే మాదిగ, ఉప కులాల విద్యార్థులకు భవిష్యత్తు అన్నారు. వర్గీకరణ సాధన కోసం అంతిమయుద్ధంగా మాదిగల విశ్వరూప మహాసభకు పిలుపునిచ్చామని లక్షలాదిమంది మాదిగ ఉపకులాల విద్యార్థులు ఈ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతి ఆకాంక్షను, ఆవేదనను యావత్తు ప్రపంచానికి తెలియజేసే విధంగా మహాసభను నిర్వహించ బోతున్నామన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీని రప్పిస్తున్నామని అన్నారు. అనేక ఉద్యమాలకు కేంద్రమైన ఓయూ గడ్డ నుంచి మాదిగ, ఉప కులాల విద్యార్థులు విశ్వరూపానికి పెద్ద ఎత్తున కదలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రొ. కాశీం , డీన్ గడ్డం మల్లేష్ , హెచ్‌సీయూ ప్రొ. గుండె మేడ నాగరాజు, ప్రొ. బి.విద్యాసాగర్ , ఇఫ్లూ ప్రొ. వై. సురేష్ బాబు,ప్రొ. మద్దిలేటి,ప్రొ. నాగరాజు, కోట రాజే ష్, సంపంగి శంకర్, విద్యార్థి సంఘాల నాయ కులు నలిగంటి శరత్ కుమార్ గారు, తాళ్ల అజయ్, రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ ,దుబ్బ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి స్వతంత్ర అభ్యర్థిగా నవీన్ యాదవ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఎంఐఎం టికెట్ వస్తుందని ఎదురు చూసి టికెట్ రానందున ,స్వతంత్ర అభ్యర్థిగా తిరిగి రెండవసారి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉంటున్నట్టు నవీన్‌యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014లో ఎంఐఎం అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో ఉన్నానని, అప్పటి నుంచి ఎంఐఎం పార్టీ తనను ఎంతో ఆదరించిందని చెప్పారు. అయితే 2018 ఎన్నికలలో అనివార్య కారణాల వలన స్వతంత్ర అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నుంచి పోటీలో నిల్చున్నానన్నారు. తాను యూసు ఫ్‌గూడలో పుట్టి పెరిగినందున తన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ 40 సంవత్సరాల నుంచి రాజకీయ నాయకుడిగా, పీజేఆర్ కు డి భుజంగా ఉండి, ఎంతో మందికి అండగా ఉండి అనేకమందిని ఆదుకున్నాడని తెలిపారు. తాను ఉన్నత చదువులు చదివినప్పటికీ రాజకీ యంలోనికి వచ్చానని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల యువకులు, అన్ని మతాల వారితో మంచి సంబంధాలు ఉన్నందున 2018 స్వతంత్ర అభ్యర్థిగా నిల్చోగా సుమారు 19 వేల ఓట్లు వచ్చాయని తెలిపారు. జాతీయ పార్టీ అయిన బీజేపీకి కేవలం 8300 ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు. ఇప్పుడు జరిగే ఎన్నికలలో కూడా స్థానికులు తన వెంటే ఉంటారని, ముస్లిం సోదరులు అందరూ ఎంఐఎంకు ఓటు వేయరన్నారు. అన్ని వర్గాల నాయకులతో స్నేహితులతో, యువకులతో చర్చించిన తర్వాతే రెండోసారి స్వతంత్ర అభ్య ర్థిగా పోటీలో నిల్చుంటున్నానని తెలిపారు. తాను పోటీలో ఉన్నందున ఏ పార్టీకి నష్టం జరుగుతుందో, మేలు జరుగుతుందో అనే ఉద్దే శం తనకు లేదని తెలిపారు. తన బలం నిరూపిం చుకొనుటకే పోటీలో ఉంటున్నానన్నారు. తనను గెలిపిస్తే నిత్యం స్థానిక ప్రజలతోనే ఉంటానని, బయట నుంచి వచ్చిన వారిని గెలిపిస్తే మీకు రక్షణ ఉండదన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు యూసుఫ్ గూడా పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేస్తున్నట్టు తెలిపారు.



హాష్ ఆయిల్ పట్టివేత

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

హాష్ ఆయిల్ తరలిస్తున్న వ్యక్తిని జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే... జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లో బుధవారం జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీస్ అధికారులు సోదాలు నిర్వహిస్తుండగా, గంజి వెంకటేష్ అనే వ్యక్తి 50 గ్రాముల హాష్ ఆయిల్ని తన కేటీఎం బైక్ పై తరలిస్తూ పట్టుబడ్డాడు. బైక్, హాష్ ఆయిల్ సీజ్ చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. పట్టుబడిన డ్రగ్ విలువ రూ. 25000 ఉంటుందని తెలిసింది. ఈ విషయం పై మరింత లోతుగా విచారణ జరిపి అనంతరం రిమాండ్ చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వాసు దేవ రావు, సబ్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మాచారి తెలిపారు.

ఓయూలో రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

టీపీసీసీ చీఫ్, ఎంపీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి తేజవత్ వెంకట్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వలిగొండ నరసింహ, గగులోతు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ఉస్మానియా విద్యార్థులు అందరి మీద మాట్లా డినట్లు మంత్రి కేటీఆర్, వారి కార్యకర్తలు ప్రచారం చేస్తున్న మాటలను ఉస్మానియా విద్యార్థిలోకం తోపాటు యావత్ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ సమాజం నమ్మే స్థితిలో లేరన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు భారత్ జోడోయాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఉస్మానియా పర్యటన అడ్డుకుంటామన్న బీఆర్ఎస్ పార్టీ అనుబంధ విభాగం విద్యార్థులను అని స్పష్టం చేశారు. అలుపెరుగని పోరాటం చేస్తున్న నాయకుడిపై ఆరోపణలు చేస్తే నమ్మే స్థితిలో విద్యార్థులు ప్రజలు లేరని చేతనైతే తొమ్మిదేండ్ల పరిపాలనలో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ సమాజానికి చేసిన మేలేంటో చెప్పాలన్నారు. పేపర్ లీకేజీలు ఉద్యోగ నియామకాల మీద ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వేదిక చర్చ సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, సుధాకర్, అశోక్, రాజా, వినయ్, వివిధ డిపార్ట్మెంట్స్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



బీజేపీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్‌లో బీజేపీ కార్యలయాన్ని బుధవారం బీజేపీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక రెడ్డితో కలిసి ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు, లంకల దీపక్ రెడ్డి పూజ చేసి అనంతరం బోరబండ డివిజన్‌లో ,వినాయక్ రావు నగర్, బంజారానగర్, స్వరాజ్ నగర్‌లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. భారీ ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

బాలానగర్‌లో రూ.52 లక్షలు సీజ్



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీసులు, ఎస్‌ఓటి సిబ్బంది మంగళవారం రాత్రి సంయుక్తంగా చేపట్టిన వాహనాల తనిఖీలలో భాగంగా బాలానగర్ శోభన బస్టాప్ సమీపంలో ఎస్‌ఓటి పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వాహనంలో తరలిస్తున్న రూ. 52.50 లక్షలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ భాస్కర్ తెలిపారు. మంగళవారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 52.50 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి తరలిస్తున్న డబ్బును సీజ్ చేశామని ఈ సందర్భంగా సీఐ తెలిపారు. రూ.50 వేలకుపై మించి నగదు తరలిస్తున్న వారంతా అందుకు సంబంధించిన ధృవపత్రాలు కలిగి ఉండాలని సీఐ భాస్కర్ సూచించారు.

ప్రతిపక్షాల వాగ్దానాలను నమ్మొద్దు



- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ

నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రతిపక్షలైన కాంగ్రెస్, బీజేపీ వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో మర్రికి మద్దతుగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ గోపాల్ నగర్, జెఎల్ఎన్ఎస్ నగర్ తదితర ప్రాంతాలలో ఆమె ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ మోస పూరిత వాగ్దానాలు, ఆయా పార్టీలు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను హామీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అన్ని వర్గాల సమతుల్యమైన మ్యానిఫెస్టోను ప్రజలు ఆదరిస్తున్నారు. రానున్న ఎన్నికలలో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వడానికి గౌతమ్ నగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, మల్లికార్జున నగర్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటయ్య, అచ్యుతరావు ,గోపాల్ రెడ్డి, సత్యనారాయణ ,చిట్టిబాబు ,శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జీకే శ్రీదేవి హనుమంతరావు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. డివిజన్ పరిధిలోని జీకే సరస్వతి ఫంక్షన్ హాల్‌లో ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు సమక్షంలో ఆమె బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తాను బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. తనతో పాటు మధుసూధన్ రెడ్డి తన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి తామంతా పార్టీలో చేరినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు కు కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ జీకే శ్రీదేవి హనుమంతరావు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవీఆర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మల్లు రవి, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్, జీవీఆర్ అభిమానులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌ను ఆదరించండి ప్రజల కష్టాలు తీరుస్తాం



- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-మల్కాజిగిరి

కాంగ్రెస్‌ను ఆదరించండి ప్రజల కష్టాలు తీరుస్తామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మల్కాజిగిరి పరిధిలోని దుర్గా నగర్‌లో మంగళవారం రాత్రి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో 6 పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతిష్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్, కొండ గౌడ్, భాస్కర్, సాయినాథ్ గౌడ్, నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి 140 డివిజన్ కార్పొరేటర్ ఎన్నికలలో ఇండిపెండెడ్ అభ్యర్థిగా పోటీచేసిన గోగికర్ అరుణ్ కుమార్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ లో జాయినింగ్ అయ్యారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, మోహన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పరిగూడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్ , బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ,బాబు, సత్యనారాయణ, సంపత్ రావు పాల్గొన్నారు.



రాష్ట్రాన్ని వేరే పార్టీ చేతుల్లో పెట్టొద్దు..



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాన్ని వేరే పార్టీ చేతుల్లో పెట్టి ఆగం చేసుకోవద్దని కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం అల్లాపూర్ డివిజన్‌లో పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, ప్రజలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆయనతో పాటు స్థానిక కార్పొరేటర్ సబియ గౌసుద్దీన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్ ఒకప్పుడు రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ మౌలిక సదుపాయాలు వంటివి లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారన్నారు. పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో అద్దాలు లాంటి రోడ్డును ప్రతి గల్లీ గల్లీకి నిర్మించుకున్నామన్నారు. ప్రధానంగా రామారావు నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న నాలా సమస్యకు పరిష్కారం చూపామన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ కానీ బీజేపీ కానీ ఏనాడు ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఇందుకు నిదర్శనమే పదేండ్ల కాలంలో జరిగిన విప్లవాత్మక మార్పులు ప్రజలు గమనిస్తున్నారన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

దర్గాలో పూజలు నిర్వహించిన చున్ను పాషా



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ సీనియర్ నాయకులు చున్ను పాషా ఆధ్వర్యంలో హజరత్ కాజా బండి నవాజ్ గుల్బర్గా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఫయాజ్, ఎండి కాజా పాషా, ఎండి గౌస్ పాషా, యం.డి అబిద్, రఫిక్, అద్నాన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలతోనే సువర్ణ అధ్యాయం



- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గాజులరామారం మైనారిటీ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మైనారిటీలకు ప్రయోజనం చేకూర్చే వనరులు, అవకాశాలను సమానంగా పంపిణీ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ మహాలక్ష్మి పథకాన్ని మహిళలకు వివరిస్తూ జ్యోత్స్నా శివారెడ్డి చేస్తున్న ఎన్నికల ప్రచారణ నియోజకవర్గంలో మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. మహిళలకు కాంగ్రెస్ మహలక్ష్మి స్కీం వివరాలు తెలియ జేస్తూ కొంపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం చేస్తూ మహిళలను చైతన్యవంతం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలు తెలంగాణకు సువర్ణ అధ్యాయం తీసుకు రానున్నాయని జ్యోత్స్నా శివారెడ్డి అన్నారు.

కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుకి మద్దతుగా మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మటన్ షాప్‌లో మటన్ కొడుతూ ప్రచారం నిర్వహించారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కాంగ్రెస్‌ను గెలిపించాలని నాయకుల ప్రచారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును గెలిపించాలని కోరుతూ బుధవారం 134 డివిజన్ పరిధిలో ఆ పార్టీ నాయకులు నల్ల బలవంత రెడ్డి ,నాగేశ్వరరావు, రజసింహ రేడి,సూర్య కిరణ్ అదవ ర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా గెలిపించుకోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఈ ఐదేండ్ల కాలంలో అనేక అభి వృద్ధి, సేవాకార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఇవన్నీ గమనించి మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి 'కాంగ్రెస్' అభ్య ర్థి మైనంపల్లి హన్మంత రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

జిల్లాలో నేడు 41 నామినేషన్లు దాఖలు

మేడ్చల్ నియోజకవర్గం నుంచి 17 మంది నామినేషన్లు

అభ్యర్థి	పార్టీ
1.సీ హెచ్.మల్లారెడ్డి	భారత్ రాష్ట్ర సమితి
2.మురళీధర్ పెద్దపల్లి	స్వతంత్ర అభ్యర్థి
3.జంగయ్య ఈదులకంటి	స్వతంత్ర అభ్యర్థి
4.కులకర్ణి పవన్ కుమార్,	స్వతంత్ర అభ్యర్థి
5.)వీరవెంకటకష్ణమోహన్ కందేపి	స్వతంత్ర అభ్యర్థి
6.బాల సుబ్రహ్మణ్యం ఊర	స్వతంత్ర అభ్యర్థి
7.జైపాల్ రెడ్డి గుమ్మడి	స్వతంత్ర అభ్యర్థి
8.బలిజపల్లి చంద్ర మౌళి	స్వతంత్ర అభ్యర్థి
9.నవీన్ కుమార్ సాయిని,	స్వతంత్ర అభ్యర్థి
10.రామంచర్ల శ్రీకాంత్	స్వతంత్ర అభ్యర్థి
11. కంటే సాయన్న	స్వతంత్ర అభ్యర్థి
12.పల్లవి సాంబయ్య,	దళిత బహుజన పార్టీ
13.పుల్లూరి రవి,	స్వతంత్ర అభ్యర్థి
14.ఒక్కరం చౌదరి,	స్వతంత్ర అభ్యర్థి
15.మిట్ట నర్సయ్య గౌడ్	స్వతంత్ర అభ్యర్థి
16.చింతల అంకాలమ్మ,	భరోసా పార్టీ
17.శ్రీలత కుంభం	స్వతంత్ర అభ్యర్థి

మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి 7 నామినేషన్లు

అభ్యర్థి	పార్టీ
1.రవికోటి మదన్ మోహన్	స్వతంత్ర అభ్యర్థి
2.పద్మజ గడ్డం,	ప్రజా ఏక్తా పార్టీ
3.షైక్ ఫైయజ్ అహ్మద్,	దేశ్ జనహిత పార్టీ
4.విగ్నేశ్వర్ రెడ్డి పీసారి	స్వతంత్ర అభ్యర్థి
5.ఎ.రాజేందర్	భారతీయ జనతా పార్టీ
6.చుండి శోభన్‌బాబు	తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ
7.కందిబండ నరసింహ రావు	స్వతంత్ర అభ్యర్థి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి 8 నామినేషన్లు

అభ్యర్థి	పార్టీ
1.చౌదరి గారి స్వాతిక	విద్యార్థుల రాజకీయ పార్టీ
2.తోట సువర్ణ	ఇండియా ప్రజా బంధు పార్టీ
3.రసూరి చంద్రశేఖర్	రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
4.మహమ్మద్ మహిషన్	స్వతంత్ర అభ్యర్థి
5.దుర్గారావు దూలం	స్వతంత్ర అభ్యర్థి
6.కార్తీక్ యాదవ్ మేకల	సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి
7.కార్తీక్ యాదవ్ మేకల	స్వతంత్ర అభ్యర్థి
8.దొంతుల రమేష్ ముదిరాజ్	అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్

కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 3 నామినేషన్లు

అభ్యర్థి	పార్టీ
1.మీదింటి అచ్యుతానంద్	ప్రజా ఏక్తా పార్టీ
2.చుక్క తిరుపతి	మార్కిస్ట్ కమ్యూనిటీ పార్టీ అఫ్ ఇండియా
3.మామిళ్ళ ఆనంద్,	ఇండియా ప్రజా బంధు పార్టీ

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 04 నామినేషన్లు

అభ్యర్థి	పార్టీ
1.పరమేశ్వర్‌రెడ్డి మందుముల	ఇండియన్ నేషనల్ కాంగ్రెస్
2.ఎం.జగదీష్ రాజ్	శివ సేన
3.చింత గణేష్	ధర్మ సమాజ్ పార్టీ
4.బేతనభట్ల శివకుమార్	విశ్వా భరత్ పార్టీ

బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్
- రంగారెడ్డి నగర్ డివిజన్‌లో కాంగ్రెస్, బీజేపీల నుంచి భారీ చేరికలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సుభక్షంగా ఉంటుందని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. బుధవారం సాయంత్రం రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ లో బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సతీష్ గట్టొజీ, వార్డ్ మెంబర్ లక్ష్మణ్ గౌడ్, సీనియర్ ఉద్యమ నాయకులు రషీద్‌ల ఆధ్వర్యంలో డివిజన్ కు చెందిన కిద్మత్ ఆర్గనైజేషన్ అండ్ టీం (అర్భత్ అండ్ ఫ్రెండ్స్), క్రీస్తు చర్చ్ సభ్యులు, మౌనిక టీం ల సభ్యులు దాదాపు 500 మంది, అనంతరం గిరి నగర్ కు చెందిన క్రాంతి కుమార్ (పింటు) వారి మిత్ర బృందం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్ గౌడ్ గార్ల సమక్షంలో దాదాపు 300 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో గత తొమ్మిదేళ్ల కాలంలో ఇచ్చిన హామీలను, వాగ్దానాలను



నెరవేర్చామని చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో క్రాంతి కుమార్, సోనూ, సాయి, చింటూ, అక్షయ్, బన్నీ, ప్రేమ్, వంశీ, గౌతమ్, విష్ణు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మా మద్దతు కేపీ వేకానందకే



- మొండివారు కులస్తుల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బుధవారం చింతల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ మొండివారు కుల హక్కుల సాధన సమితి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొండి వారి కులస్తుల అభ్యున్నతి కోసం పనిచేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్, ప్రభుత్వమేనన్నారు. మీ సహాయ సహకారాలు మాపై ఎల్లవేళలా ఇలాగే ఉండి మరో మారు బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొండివారు కులస్తుల సంఘం అధ్యక్షులు మేనుగా సాయికిరణ్, ప్రధాన కార్యదర్శి మచ్చ నాగరాజు, కోశాధికారి మేనుగా హరీష్, సలహాదారులు మచ్చ ప్రభుదాస్, మేనుగా సురేష్, మేనుగా నిర్మల్ కుమార్, ఇతర సభ్యులు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం'



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కమాన్ వద్దగల కే.జి.ఆర్ కన్వెన్షన్‌లో బుధవారం టీడీపీ అధ్యక్షులు అనిల్ కరుటూరితో పాటు పలువురు టీడీపీ నాయకులూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తొమ్మిదేండ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనా, సంక్షేమ పథకాలు అందిస్తూ నియోజక వర్గాన్ని అగ్రపథాన నిలిపామన్నారు. రానున్న రోజుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం, ప్రజల భాగ్యస్వామ్యంతో మరింత అభివృద్ధిని చేపడుతామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి దిశగా పలు సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు అండదండలుగా నిలుస్తుందని కేవలం బీఆర్ఎస్ పార్టీ ద్వారానే ప్రజలకు అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీడీపీ అధ్యక్షులు అనిల్ కరుటూరి, ప్రగతి నగర్ టీడీపీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులూ కిరణ్ తలసాని, తెలుగు యువత ప్రెసిడెంట్ దిలీప్ వర్మ, టీడీపీ యూత్ సెక్రటరీ గంగాధర్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి(7 వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్), ఆవుల సురేష్ యాదవ్ (13వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్) పాల్గొన్నారు.

పిల్లల్లో ఆర్ఎస్‌వీ సంక్రమణ

- డాక్టర్ శ్రీనివాస్ జక్కా, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, పల్మనాలజిస్ట్, అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్, ఆర్ఎస్‌వీ, ప్రపంచవ్యాప్తంగా శ్వాసకోశ వ్యవస్థకు సంక్రమించే అత్యంత సాధారణ వైరస్‌లలో ఒకటి. చాలా మంది వ్యక్తులు తేలికపాటి, జలుబు వంటి లక్షణాలతో ఒకటి లేదా రెండు వారాల్లో కోలుకుంటారు, అయితే ఈ వ్యాధి శిశువులు, పెద్ద వయసు వ్యక్తులు కొన్ని అధిక-ప్రమాద సమూహాలలో తీవ్ర ప్రభావం చూపుతుంది అని డాక్టర్ శ్రీనివాస్ జక్కా, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, పల్మనాలజిస్ట్, అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ వారు తెలిపారు. ఆర్ఎస్‌పీ

అత్యంత తీవ్రమైన అంటువ్యాధి. ఈ వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు ఇది తుంపర్ల ద్వారా వ్యాపిస్తుంది. ఈ సమస్య బారిన పడిన వ్యక్తి వదలిన తుంపర్లతో కూడిన గాలిని పీల్చినప్పుడు వైరస్ శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది కలుషితమైన ప్రాంతాలను తాకినప్పుడు కూడా వ్యాప్తి చెందుతుంది అని తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం : ఉప్పల్ ఎమ్మెల్యే బేతి



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్‌తో కలిసి బీఎల్ఆర్‌కు మద్దతుగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకే ఓటేయాలని కోరారు. అంతకుముందు వారికి మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, మహిళలు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి.. నీ కాలేజీల చుట్టూ 200 ఫీట్ల రోడ్లు..

పేదోళ్ల కాలనీకు 10 ఫీట్ల రోడ్లా?

- బిడ్డా మల్లారెడ్డి.. ప్రజలు నీ బట్టలు ఊడిస్తారు
- ఐదేండ్లలో ఏం చేశావని ఓట్లు అడుగుతున్నావ్
- మేడ్చల్లో 10 ఏండ్లలో రూ. 10 వేల కోట్లు దోచుకున్నావ్
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్

మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్కప్రభాకర్ గౌడ్, హరివర్ధన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర



నవతెలంగాణ-జవహర్‌నగర్

మల్లారెడ్డి.. నీ కాలేజీ చుట్టూ 200 ఫీట్ల రోడ్లు.. పేదోళ్ల కాలనీలకు 10 ఫీట్ల రోడ్లు వేస్తావా? ఇదేనా నీ సంస్కృతి.. పరిపాలన తెలవని సన్యాసి అని బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ విమర్శించారు. బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి రోడ్ నిర్వహించి పలు డివిజన్లలో పాదయాత్ర చేసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ.. మేడ్చల్లో అక్రమంగా 600 ఎకరాల భూమిను కబ్జా చేశాడని, అమాయక ప్రజలను మోసం చేస్తూ జిత్తులమారి మాటలతో కాలం వెళ్లదీస్తున్నావని, బిడ్డా మల్లారెడ్డి.. మేడ్చల్ ప్రజలు నీబట్టలు ఊడదీసి ఉరికిస్తారని అన్నారు. మల్లారెడ్డి మేడ్చలు పట్టిన దరిద్రమని, ఓట్ల సునామీలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. మల్లారెడ్డి కాలేజీలో పని చేస్తున్న ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించడమే కాకుండా.. స్థానిక నాయకులను నమ్మకుండా వారితో డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. పేదలకు విద్యా, వైద్యం, కూడు, గూడు అందినప్పుడే అభివృద్ధి చెందుతారని తెలిపారు. జవహర్‌నగర్ కాలేజీ, 100పడకల ఆసుపత్రి లేదని, నీ ఆస్తులను మాత్రం అందనంతగా పెంచుకున్నావని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కట్టిస్తానని అన్నారు. నేను యాదవ కుటుంబంలో జన్మించానని, నేను పాలు అమ్మిన కానీ నాకు కోట్ల ఆస్తులు రాలేదన్నారు. మల్లారెడ్డి పేదల భూములను కబ్జాచేసి కోట్లు దండుకుని కష్టపడి పైకొచ్చానని అనడం సిగ్గుగా ఉందన్నారు. గిరిజనుల భూములను లాక్కొన్న మల్లారెడ్డి వారి ఉసురు నీకు పుడుతుందన్నారు. జవహర్ నగర్ ప్రజలు తెలివైనా వారనీ, ఆలోచించి బహుజన బిడ్డనైన నన్ను ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కార్పొరేటర్ నిహారికగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, కల్లెపల్లి సదానంద్, కాయిత రాజుయాదవ్, అనంతలక్ష్మీ, మంజుల, రజిత, వేణు, వినయ్, మిట్టు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్భాటాలు లేకుండా మంత్రి మల్లారెడ్డి నామినేషన్



నవతెలంగాణ-కీసర

మంత్రి మల్లారెడ్డి అంటే కేరింతలు.. డాన్సులు.. హంగా మా.. సభలు సమావేశాలు అంతా హడావుడి ఉంటాయి. కానీ బుధవారం కీసరగుట్టలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి అనంతరం కీసర ఆర్‌డీవో కార్యాలయానికి ఎలాంటి ఆర్భాటాలు లేకుండా కారులో వచ్చి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

సమాచార లోపమా..ఎన్నికల ఖర్చు కోసమా

మల్లారెడ్డి బుధవారం నామినేషన్ వేస్తున్నారని అందరికీ తెలియదని, కొందరికి మాత్రమే తెలుసని పలువురు నేతలు చర్చించుకున్నారు. నామినేషన్‌కు సమాచార లోపమా లేక ఎక్కువ మంది హాజరై ర్యాలీగా వస్తే ఎమ్మెల్యే అభ్యర్థి ఖర్చులో జమ అవుతుందని ఎలాంటి ఆర్భాటాలు లేకుండా నామినేషన్ వేశారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం : మంత్రి మల్లారెడ్డి

ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని మంత్రి మల్లారెడ్డి అన్నారు. నామినేషన్ వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కేసీఆర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. నాకు భగవంతుడు ఆస్తులు ఇచ్చిండు..మంచి ఫ్యామిలీ ఇచ్చిండు అని అన్నారు. నా గురించి మేడ్చల్ జిల్లాలో ప్రజలందరికీ తెలుసు అన్నారు. నా జీవితం తెరిచిన పుస్తకం లాంటిదన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానన్నారు. ప్రతి గ్రామంలో సొంత నిధులతో రోడ్లు వేశానని పేర్కొన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న పార్టీ లను తరిమికొట్టాలన్నారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి పెద్ద మెజార్టీ ఇవ్వాలన్నారు.

మేడ్చల్‌లో 17 నామినేషన్లు దాఖలు

- బీఆర్ఎస్ అభ్యర్థిగా మల్లారెడ్డి దాఖలు
- ఎన్నికల అధికారి రాజేష్ కుమార్‌గౌడ్



నవతెలంగాణ-కీసర

మేడ్చల్‌లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా 17 మంది అభ్యర్థులు బుధవారం నామినేషన్లు వేసినట్లు మేడ్చల్ నియోజకవర్గం ఎన్నికల అధికారి రాజేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ నుంచి సీహెచ్ మల్లారెడి, భరోసా పార్టీ నుంచి సీహెచ్ అంకాలయ్య, దళిత బహుజనపార్టీ నుంచి పి.సాంబయ్య, ఇండిపెండెం ట్ అభ్యర్థులుగా ఆర్.శ్రీకాంత్ ,కుమార్ సైని, చంద్రమౌళి ,జైపాల్ రెడ్డి ,బాలసుబ్రహ్మణ్యం ,కృష్ణ మోహన్ ,పవన్ కుమార్ , జంగయ్య , మురళీధర్ ,నర్సయ్య గౌడ్ ,చౌదరి ,రవి ,సాయన్న ,శ్రీలత నామినేషన్లు వేశారని ఎన్నికల అధికారి రాజేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మున్సిపాలిటీ కేంద్రంలో ఉమ్మడి శామీర్‌పేట మండల మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం వారి తండ్రి సురేష్ యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు నూతన బట్టలు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు, వీరారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సుభాష్ యాదవ్ కౌన్సిలర్ రాజు యాదవ్, ఆనంద్ యాదవ్, ప్రహ్లాద యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు : బన్నాల ప్రవీణ్



నవతెలంగాణ-ఉప్పల్

కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దని చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ అన్నారు. బుధవారం డివిజన్‌లని నాయకులతో కలిసి ఇంటింటికీ ప్రచారంలో నిర్వహించారు. చిల్కానగర్ డివిజన్‌లోని బాలేందర్ షాప్, మల్లికార్జున్ నగర్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి బండారి లక్ష్మారెడ్డి గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెబుతుంటే సంతోషంగా ఉందన్నారు. యువతులపెండ్లి కోసం కల్యాణలక్ష్మీ కింద రూ.లక్ష116, వృద్ధులు పెన్షన్, దళిత బంధు, డబుల్ బెడ్రూంలు ఇచ్చిన కేసీఆర్‌ను గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ఇతర ఏ పార్టీలకు ఓటు వేయబోమని తేల్చి చెబుతున్నారని ప్రవీణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, ఆటో శ్రీను, బాలేందర్, సుందర్, ఉపేందర్, షఫీ, నర్సింగ్ నేత కుమార్, ప్రసాద్‌చారి, హనీఫ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులున్నారు.

నకిలీ పోలీస్ అరెస్టు



- రూ.1.38లక్షల నగదు, ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్ల స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీస్‌గా చెలామణి అవుతూ డబ్బులు దండుకుంటున్న నకిలీ పోలీస్‌ను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని నుంచి రూ.1.38లక్షల నగదు, ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం డీసీపీ నితికాపంత్ తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లాకు చెందిన సృజన్‌కుమార్ చెడు అలవాట్లకు బానిసయ్యాడు. సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్న నిందితుడు ద్విచక్రవాహనానికి నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై దూసుకెళ్లేవాడు. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ల తదితర ప్రాంతాల్లో ఒంటరిగావున్న యువతీయువకులను ప్రేమికులను, జంటలను టార్గెట్ చేసుకుని పోలీస్‌నంటూ వారిని బెదిరించి అందినకాడికి దండుకుంటున్నాడు. మరికొన్ని సార్లు పోలీస్‌డ్రెస్ వేసుకుని సచివాలయం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్నానని బెదించి డబ్బులు లాగేవాడు. సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ బీ.రాజు నాయక్ నిందితుడిపై ప్రత్యేక నిఘా వేశారు. నిందితుడిని అరెస్టు చేసి విచారణ కోసం సచివాలయం పోలీసులకు అప్పగించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం : మలిపెద్ది సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి పక్కా వస్తుందని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఉమ్మడి శామీర్‌పేట మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శామీర్‌పేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు విష్ణువర్ధన్‌గౌడ్, మూడుచింతలపల్లి మండల బీ ఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షురాలు శ్యామల, శామీర్‌పేట మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి ,ఉమ్మడి శామీర్‌పేట మండల వైస్ ఎంపీపీ వల్లపు లక్ష్మీ నారాయణ, అలియబాద్ మాజీ ఎంపీటీసీ మంజుల మాధవరెడ్డి, లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ సక్రి లక్ష్మణ్ నాయక్ తదితరులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు యాదవ్, తూంకుంట మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్న బీఆర్ఎస్



నవతెలంగాణ-ఘట్కేసర్

బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం చౌరిగూడ గ్రామంలోని ప్రతి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతోందని చౌదరిగూడ గ్రామ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. బుధవారం చౌదరిగూడలో ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ.. మల్లారెడ్డి భారీ విజయం సాధించబోతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బయలు రాములుగౌడ్, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, ఎంపీటీసీ పులకంటి భాస్కర్‌రెడ్డి, నాయకులు సందీప్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో పరమేశ్వర్‌రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని నవోదయ నగర్ కాలనీలో కాంగ్రెస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడుతూ..పేరుకే పట్నం తప్పా కాలనీల్లోని సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వానొస్తే కాలనీలు వాగులను తలపించేలా ఉన్నాయని పేర్కొన్నారు. గల్లీలను బాగుచేసుకోవాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కాలనీ ప్రజలు మూకుమ్మడిగా కాంగ్రెస్‌కు మద్దతిచ్చి తనను గెలిపిస్తే ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ప్రతి ఇంటికీ ఆరు గ్యారెంటీలు అందేలా కృషి చేస్తానని భరోసానిచ్చారు.

కాంగ్రెస్ పార్టీలోకి యువత భారీగా చేరికలు



నవతెలంగాణ-కాప్రా

హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని రాజీవ్ నగర్ యువత మూకుమ్మడిగా కాంగ్రెస్ ఉప్పల్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరకాలన్నా, నిరుద్యోగ భృతి అందాలన్నా కాంగ్రెస్ సర్కార్‌తోనే సాధ్యమన్నారు. మా వెంట ఉండే మా అన్న పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించుకోవాలన్న కోరికతో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. అనంతరం యువత ఆశయ సాధన కోసం పని చేస్తానని పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ఇంద్రానగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మన బస్తీ.. మన బీఎల్ఆర్ కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మన బస్తీ.. మన బీఎల్ఆర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద కుటుంబాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ఈ సారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంద్రానగర్, కైలాసగిరి, రాజీవ్ నగర్, నవోదయనగర్ కాలనీల నుంచి బస్తీవాసులు, డివిజన్ మాజీ అధ్యక్షులు ప్రవీణ్, జంపాల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సాధారణ ఎన్నికలు 2023 నియమావళిలో భాగంగా జిల్లాలో అన్ని శాఖల నోడల్ అధికారులు సమన్వయంతో విధులను నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల వ్యయం, ఎక్సైజ్, జీఎస్టీ, ఎంసీసీ, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్ల అంశాలపై ఆయా నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా నగదు, మద్యం పంపిణీపై దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువులు సీజ్ చేసిన సందర్భాల్లో అన్ని బృందాలు సమన్వయంతో పని చేయాలని సూచించినారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. పట్టుబడిన నగదు, ఆభరణాలు, ఇతరాత్రాలను ఎన్నికల నియావళి మేరకు సీజ్ చేయాలన్నారు. సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బృందాల ద్వారా సమక్షించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. నగదును జప్తు చేసిన సందర్భాల్లో తగిన రీతిలో విచారించి తప్పనిసరిగా రశీదులు అందించాలని ఆదేశించారు. తగిన ఆధారాలను చూపించి నగదును తీసుకునే వెసులుబాటు ఉందనే విషయాన్ని వివరించాలన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ గురించి తెలపాలన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజూ ఎన్ని కేసులు బుక్ చేస్తున్నారో.. వాటి వివరాలను పూర్తిగా చెప్పాలని తెలిపారు. ప్రతి రోజూ తమ రిపోర్ట్‌లు ఒక నిర్ణితమైన ఫార్మాట్‌లో సమర్పించాలన్నారు. ఎన్నికల సమయంలో సీజ్ చేసే నగదు, బంగారం, మద్యం, ఇతర విలువైన అభరణాల విషయంలో నోడల్ అధికారులందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ఆకాంక్షించారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు డీసీవో శ్రీనివాసమూర్తి, డీటీవో నర్సింహ, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు అరుణ్ కుమార్, విజయభాస్కర్, జీఎస్టీ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

చామకూర మల్లారెడ్డి గెలుపే లక్ష్యం



- పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్‌రెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. మంత్రి మల్లారెడ్డి నామినేషన్ సందర్భంగా బుధవారం గాయత్రీ మాత ఆలయంలో కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మల్లారెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చామకూర మల్లారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, నాయకులు బాలేష్, బాల్‌రెడ్డి, సాయిరెడ్డి, నర్సింగరావు, రాజశేఖర్, రాజేష్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

కీసర ఆర్‌డీవో కార్యాలయంలో మంత్రి మల్లారెడ్డి నామినేషన్ వేయడానికి ముందుగా కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామిని మంత్రి మల్లారెడ్డి బుధవారం దర్శించుకున్నారు. మంత్రి మల్లారెడ్డిని ఆలయ చైర్మెన్ తటకం రమేష్‌శర్మ, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతించారు. ఆలయంలోని మూలవిరాట్‌కు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మండపంలో మంత్రి మల్లారెడ్డికి వేద పండితులు ఆశీర్వచనాలు, మహా ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బి.వెంకటేష్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ దయాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మందా సంజీవరెడ్డి, కీసర సర్పంచ్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో మూడు నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లో బుధవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి.

1) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మంద ముళ్ల పరమేశ్వర్‌రెడ్డి నామినేషన్‌ను ఆయన సతీమణి మంద ముళ్ల రజితారెడ్డి దాఖలు చేశారు.

2) శివసేన అభ్యర్థిగా ఎం. లక్ష్మణ్ నామినేషన్ వేశారు.

3) విశ్వ భారతీ పార్టీ అభ్యర్థిగా బేతన్ బట్ల నామినేషన్ దాఖలు చేసినట్టు ఉప్పల్ రిటర్నింగ్ అధికారి అగస్త్య తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేని మంత్రి మల్లారెడ్డికి ఓటు అడిగే హక్కు లేదు

ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని మోసం చేసిన మంత్రి మల్లారెడ్డికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మేడ్చల్ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్‌లో 2007 నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నా గెలిచిన ప్రతీ ఎమ్మెల్యే హామీలు ఇచ్చి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన మంత్రి మల్లారెడ్డిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామన్న వారికే ఓటు వేయాలని సూచించారు. మల్లారెడ్డికి యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, విద్యాసంస్థలకు అనుమతులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. మంత్రులు కేటీఆర్, సబితాఇంద్రారెడ్డిలు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని తెలిపారు.

c m y k

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE-Cum-XI ADDL.METRO-POLITAN MAGISTRATE, R.R.DIST. AT: UPPERPALLY.

O.S.No. 392 OF 2023

BETWEEN:

M.Sumathi Devi ...Plaintiff

AND

The Tahasildar, Gandipet Mandal, Ranga Reddy Dist. T.S and another ....Defendants

To,

All concerned

Please take notice that my client Smt.Sumathi Devi filed above suit O.S.No.392/2023 before the Hon'ble Prl. Junior Civil Judge –Cum-XI Addl.Metroplitan Magistrate, Upperpally, R.R.Dist for declaration of legal heir as her husband late Mosali Anna Reddy who died on.22-3-2021 and asking her to declare the legal heirs of late Mosali Anna Reddy other consequential relief in the above suit against all concerned. The above suit is posted to 13-11-2023 for your appearance before the court on.13-11-2023 at 10.30 am. Either in the person or through advocate who are interested in subject case or else the matter will be decided ex-parte.

By order of the court.

Sd/-

N.Bhavani Sankar

Advocate.

O/c.2-2-72, Upperpally, Hyderguda, Hyderabad-48. Cell No.9000519567.

IN THE COURT OF THE HON'BLE I ADDI JUNIOR CIVIL JUDGE. MEDCHAL-MALKAJGIRI DISTRICT. AT : MEDCHAL

O.S.No.591 OF 2023

1.Set.P.Umarani & 2 others .....Plaintiff

AND

1.The Tahsildar, Dundigal-Gandi maisam Mandal, Medchal Malkajgiri District, Telanga State.

2. All concorned .....Defendants

To,

All Concemed .....Defendant No.7

PUBLIC NOTICE

Please take notice that the Plaintifs 1.Smt.PASUPULA UMARANI, W/o Late Pasupula Ramesh, 2. Smt. PARUSHA MAMATHA, W/o. Parusha Anjaneyulu, D/o.Late Pasupula Ramesh, 3. Smt. BANDARI JYOTHI, W/o. Bandari Rama krishana, D/o.Late.Pasupula Ramesh, have filed the above suit against the Defendants vide **O.S.991/2023** on the file of the above said Hon'ble Court to declare them as Legal Heirs of Late **PASUPULA RAMESH,** S/o. Late Pasupula Mallaiah in respect of the Property **No.1 i.e., Plot bearing No.68, admeasuring 250.0 Sq. Yards or 209.0 Sq .Mtrs, in Survey Nos.272, 273, 273/Part, 273/Part, 279/Part, 279, 285, 286, 287, 288, 289, 290 & 292 and Property No.2 i.e., Half Share of the Plot bearing No.6, (admeasuring 152.5 Sq Yards out of 305.0 Sq Yards) in Survey Nos.264-A, 255-E and 265-E, both the properties situated at Demmarapachampally Village, Under Dundigal Municipality, Dundigal-Gandimalamma Mandal, Medchal-Malkajgiri District. T.S.** and the said suit stands posted to **20-11-3023,** if any person having any objections in granting said relief may appear before the above court on **20-11-2023 10.30 A.M.** either in person or through Advocate, failing which, the matter will be heard and decide as exparte

//BY ORDER OF THE HON'BLE COURT//

G. MALYADRI YADAV

ADVOCATE

48-348/1, Ganesh Nagar, Chimal, HYDERABAD-54,Cell:7799473803

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mr. Amar Bin Abdullah Sharabi, S/o Abdullah Bin Hassan Sharabi,** aged about 28 Years Occ:- Business, R/o H.No. 18-11-80/A/6, Barkas, Salalah, Chandrayanagutta, Hyderabad, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Chikkadapally Branch, Hyderabad for depositing his title deeds Doct.No. 6142/2018 dated 18-07-2018 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to **Mr. Amar Bin Abdullah Sharabi, S/o Abdullah Bin Hassan Sharabi,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY All that the Portion of House bearing Municipal No. 18-11-80/A/6, admeasuring 84.0 Sq.Yds or equivalent to 70.22 Sq.Mtrs, situated at Salalah, Barkas, Hyderabad, Telangana State and Bounded as follows:

North: Neighbour's House **South :** Portion of House No. 18-11-80/A/6, **East :** Neighbours House, **West :** 12'0 Wide Road

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO

C-701, Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad

Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE IV addl.DISTRICT JUDGE:: R.R.DISTRICT AT : L.B.NAGAR

O.S.No. 1686 OF 2022

Between:

M.Hemalatha and others .. Plaintiffs

And

N.Srinivas Rao and others .. Defendants

To

1. N.Shyam S/o. Late N.Hanumantha Rao R/o. 10-98,Nadergul village,Saroornagar mandal, R.R.District 500112
2. N. Ram S/o. Late N.Hanumantha Rao R/o. 10-98,Nadergul village,Saroornagar mandal, R.R.District 500112

NOTICE

Please take notice that the above plaintiff filed above case for partition against N.Srinivasa Rao along with you and others in respect of schedule property mentioned below and the said case is posted to 16-11-2023 for your appearance before the Hon'ble IV Addl.District Judge:: R.R.District At L.B.Nagar ,you shall appear before the said court on 16-11-2023 at 10-30 A.M. either in person or through an advocate , in case if you fail to appear before the above Hon'ble Court on the said date and time ,the matter will be heard exparty

SCHEDULE PROPERTY

All that the agriculture land in Sy.Nos. 39,41,42, 43 , 44, 45 46 total admeasuring Ac.11-01.5Gts., situated at Nadergul village, Balapur mandal,Ranga Reddy District and bounded by:

North: M.V.S.R college

South : Land in Survey Nos. 47,40,31 and grampanchayath road, East :: land in Survey Nos 59,38,37 and 32

West: land in Sy.Nos. 47 and 49

//BY ORDER OF THE COURT//

By

G.Ramashankar

Advocate

12-1/5,Teegala Ram Reddy Colony,Badangpet (v),Saroornagar(m) R.R.District-058-7032251997

IN THE HON'BLE COURT OF IV ADDL. DISTRICT JUDGE:: SANGA REDDY AT : SANGA REDDY DISTRICT

O.S.NO. 116 OF 2023

Between

Manne Balraju .....Petitioner/Plaintiff

And

Manne Anjaiah @ Anjaneyulu & ors. . ..respondents/Defendants

COURT NOTICE

To

M/s. Safeway Infra

Its Regd. No. 1155 Dt. 13.06.2011 Regd. Office situated at H.NO. 1-62/3,Sri Rangapuram Colony, Miyapur,Serilingampally Mandal, Ranga Reddy District – 049 Rep. by its Partner IVSN Raju S/o. Subba Raju Aged about 50 yeas, Occ : Business R/o. H.No. 47, Lumbini SLN Springs, Kondapur, Hyd-084 .....Defendants No. 15

Please take notice that the plaintiff has filed the above suit for Partition & Separate possession and for other reliefs against you & 15 others in respect of the land admeasuring Ac. 2-20 guntas in Survey No. 630/3/2 situated at Ameenpur Village, Patancheruvu Mandal, Medak district. That, the above suit is posted on 24.11.2023, for your appearance in person or through counsel, therefore you are requested to make convenience to appear on 24.11.2023 at 10.30 am with material evidence before the Hon'ble court of the IV Addl. District Judge:: Sanga Reddy District at Sanga Reddy.If you fail to appear on the said date the matter will be heard and decided in accordance with law.

(BY THE ORDER OF THE COURT)

S.Venu Gopal

Advocate

H.No.1-1-782/B/4,Gandhi Nagar,Hyd-500080.

Cell: 9706357711

IN THE COURT OF HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS,AT:HYDERABAD

O.S. No.150 OF 2023

Between:

The Indigenous Churches in India Trust ... Plaintiffs

AND

Mr.Ragi Veerachari and 7 others ... Defendants

To,

1) Mr.S.Pushparaj @ David, S/o.Subramanyam, Aged 35 yrs, R/o.Zion Prayer House, Plot No.76 & 77,NGO Colony, Vanasthali puram,Ranga Reddy District-500 070, Telangana. .. Defendant No.3

2) Mr.K.Varun,S/o.Yellamandaiah, Aged about 40 yrs, Occ: Driver R/o.Flat No.36, 5th Floor, B Block, Tirumala Apartment, Gandhi Nagar,Musheerabad, Hyderabad – 500 020, Telangana. .. Defendant No.5

WHEREAS the Plaintiffs has instituted suit for Perpetual Injunction against you for the Suit Schedule Properties and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 23rd day of November, 2023 at 10.30 O' clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of Service of this Summon a written statement of your defence and to produce the said day all documents in anybody's possession or power upon which you base your defence. Take notice that in default of your appearance and to file your written statement within 30 days, the suit will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT//

M/s.N.VENKATESWARA RAO

Advocate

501, Doyen Chambers, Beside Sarathi Studios, Ameerpet, Hyderabad-500 073 Telangana State

Ph.9912111249

PUBLIC NOTICE

The general public are hereby informed that **Shaik Mukram, S/o Shaik Suleman** aged about 45 Years Occ:- Govt. Service, Rio H.No. 17-1-186/36/A, Imambada, Yakutpura, Hyderabad, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Chikkadapally Branch, Hyderabad for depositing his title deeds Doct.No. 2271/2023 dated 25-03-2023 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to Shaik Mukram, S/o Shaik Suleman and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY All that the Residential House bearing Municiapal No.17-3- 186/36/A, admeasuring 200 Sq.Yds or equivalent to 167.22 Sq.Mtrs, situated at Imambada, Yakutpura, Hyderabad, Telangana State and Bounded as follows:

North: Owaisi Ground **South :** Negihbour's House, **East :** Neighbour's House, **West :** Lane

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO

C-701, Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad

Mob:-9849091266

మహారాజ శ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.66-2021

ఇన్

ఓ.ఎస్.నెం.277-2019

మండువ మారుతి ప్రసాద్ .....పిటీషనరు

వర్సెస్

రాయవరపు గురవయ్య(లేటు), మరియు ముగ్గురు .....రెస్పాండెంట్స్

టు:

3వ రెస్పాండెంట్:

ధనియాల శ్రీదేవి, భర్త హరికృష్ణ, బాలాజినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్.

4వ రెస్పాండెంట్:

గద్దె సునీత, భర్త చంద్రశేఖర్, కూకట్‌పల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ, హైదరాబాద్.

పై నంబరు గల పిటీషన్ నందు మీరు 3 మరియు 4వ రెస్పాండంట్స్ అయివున్నారు. పై నంబరు గల దావా వాది దావా పరిహారం నిమిత్తం మీ తండ్రి గారు రాయవరపు గురవయ్య గారి మీద పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. మీ తండ్రి గారి మరణానంతరం, అతని వారసులుగా మీ ఇద్దరిని మరియు సోదరుడు కొండలరావును 2, 3, 4,వ ప్రతివాదులుగా చేర్చమని పై నెంబరు గల దావాలో పై నంబరు గల పిటీషన్ దాఖలు చేయగా, మీ నోటీసు నిమిత్తం తేది **22.11.2023**కి వాయిదా వేసియున్నారు. సదరు విషయంపై మీకు ఎలాంటి ఆక్షేపణలు యున్న యెడల సదరు తేది ఉదయం 10 గంటలకు 30 నిమిషాలకు పై కోర్టు ఎదుట నీవు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలుసుకోవలసినది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు

ఇట్లు

అల్లంనేని నాగేశ్వరరావు

పిటీషనరు తరుపు న్యాయవాది,

ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD

O.S.NO. 5361 OF 2023

Between:

Vinod Kumar Rathi ...Plaintiff

AND

THE MANDAL REVENUE OFFICER. All Concerned .....Defendants

NOTICE/SUMMONS

To,

All concerned

Sir,

Please take notice/Summon that the plaintiff herein filed the above suit against the Tahasildar Nampally Mandal, Hyderabad and All concerned for Declaration to Declare the plaintiff as legal heir of the Deceased father Late. Bhagwan Das died intestate on **21-01-2023.** Therefore the general public are hereby informed that if anybody having objections in this regard, may appear before the said court on **30-11-2023 at 10-30.A.M** either in person or through an Advocate before the Hon'ble court otherwise the matter will be decided in your absence as exparty.

(BY ORDER OF THE COURT)

S. MALLA REDDY

BRAMHANANDA REDDY

ADVOCATE FOR PLAINTIFF

Phone: 9394766532

(COUNSEL FOR THE PLAINTIFF)

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.67-2021

ఇన్

ఓ.ఎస్.నెం.278-2019

మండువ రంగారావు .....పిటీషనరు

వర్సెస్

రాయవరపు గురవయ్య(లేటు), మరియు ముగ్గురు .....రెస్పాండెంట్స్

టు:

3వ రెస్పాండెంట్:

ధనియాల శ్రీదేవి, భర్త హరికృష్ణ, బాలాజినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్.

4వ రెస్పాండెంట్:

గద్దె సునీత, భర్త చంద్రశేఖర్, కూకట్‌పల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ, హైదరాబాద్.

పై నంబరు గల పిటీషన్ నందు మీరు 3 మరియు 4వ రెస్పాండంట్స్ అయివున్నారు. పై నంబరు గల దావా వాది దావా పరిహారం నిమిత్తం మీ తండ్రి గారు రాయవరపు గురవయ్య గారి మీద పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. మీ తండ్రి గారి మరణానంతరం, అతని వారసులుగా మీ ఇద్దరిని మరియు సోదరుడు కొండలరావును 2, 3, 4,వ ప్రతివాదులుగా చేర్చమని పై నెంబరు గల దావాలో పై నంబరు గల పిటీషన్ దాఖలు చేయగా, మీ నోటీసు నిమిత్తం తేది **22.11.2023**కి వాయిదా వేసియున్నారు. సదరు విషయంపై మీకు ఎలాంటి ఆక్షేపణలు యున్న యెడల సదరు తేది ఉదయం 10 గంటలకు 30 నిమిషాలకు పై కోర్టు ఎదుట నీవు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలుసుకోవలసినది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు

ఇట్లు

అల్లంనేని నాగేశ్వరరావు

పిటీషనరు తరుపు న్యాయవాది,

ఒంగోలు

CHANGE OF NAME

I, **PALEM SRINIVAS FATHER OF PALEM SRI VAISHNAVI, R/O** Falt :4001- 4th Floor, Jubileebal Park, Road. No.2 Jubilee Hills, Hyd-36. in Icse pass certificate wrongly mentioned my daughter name as Palem Sri Vaishnavi, Correct name is **Palem Sree Vaishnavi**

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT AND SESSIONS JUDGE- CUM-VI ADDL. MSJ-CUM-FAMILY COURT, R.R.DISTRICT: AT : KUKATPALLY

O.S.NO. 373 OF 2019

Between:

Poojari Nanda Bai ...Plaintiff

AND

Poojari Rajesh Singh & others .....Defendants

To

1.Poojari Rajesh Singh, S/o.Kishan Singh R/o.H.No. 2-58/3/9/1 Nanakramguda Serilingampally, R.R.District.

2.Poojari Ganesh Singh S/o.Papa Singh, 3.Poojari Shankar Singh S/o.Papa Singh, 4.Poojari Naresh Singh S/o.Papa Singh No.2 to 4 are R/o.H.No.1-68 Nanakramguda Serilingampally, R.R.District.

5.Poojari Jag Mohan Singh S/o.Chotam Singh, 6.Poojari Parameshwari Bai W/o.Gore Singh 7.Poojari Vinaya Singh S/o.Gore Singh, 8.Poojari Ankush Singh S/o.Gore Singh, 9.Poojari Gowtham Singh S/o.Gore Singh 10.Poojari Rishika D/o.Gore Singh 11.Poojari Sangeetha W/o.Late Sanju Singh, 12.Poojari Bhoomi D/o.Sanju Singh Minor, Rep. by her mother Smt.Poojari Sangeetha W/o.late Sanju Singh

13.Poojari Sankesh Singh S/o Chotam Singh, 14.Poojari Poonja W/o.Paramesh Singh, 15.Poojari Rohan S/o.Paramesh Singh Minor, Rep.by his mother Poojari Poonja W/o.Paramesh Singh

Def. No.5 to 15 are R/0.1-69 Nanakramguda Village, Serilinga mpally, R.R.District

16.Poojari Bijender Singh S/o. Rajan Singh,17.Poojari Sailender Singh S/o.Rajan Singh

18.Poojari Yogu Singh S/o.Rajan Singh, Def. No. 16 to 18 are R/o.H.No.1-22/1/1, Nanakramguda village,Serilingampally, R.R.District

19.M/s.Jayam Movies Private Ltd... Rep.by its Director Dharma Teja S/o.J.B.K. Chowdary, R/o.H.No.445/2 Road No.20. Jubilee Hills, Hyderabad..

Take notice that the plaintiff herein has filed the above suit for partition and separate possession against you all. The said suit is posted to 20-12-2023 for your appearance and filing written statement. Hence you are hereby directed to appear before the above Hon'ble Court on 20-12-2023 by person or through an Advocate failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//

M/s. S.R.BHIKSHAPATHI

ADVOCATE,

Hyderabad Cell: 9676489833

Counsel for the Plaintiff

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేస్తాం

ఎస్పీ క్రాంతి కుమార్, శైలజ



నవతెలంగాణ - ధూల్ పేట్

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం తమ వంతు కృషి చేస్తామని బీఆర్ఎస్ నాయకులు ఎస్పీ క్రాంతి కుమార్, శైలజలు అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు, దివంగత పాతనగర కాంగ్రెస్ సీనియర్ నేత ఎస్.పాండురంగారావు కుటుంబ సభ్యులు ఎస్.పి.క్రాంతి కుమార్, ఎస్.శైలజ దంపతులు తమ అనుచరులతో కలిసి తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, కే.శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్‌లోని వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశానికి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు వారు సంపాదించిన దాంట్లో కొద్ది భాగం సమాజం కోసం వినియోగిస్తారని కొనియాడారు. అన్ని కులాల వారిని అక్కున చేర్చుకున్న మహా నాయకుడు సీఎం కేసీఆర్ అని హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులు అడిగిన విధంగా తుక్కుగూడలో స్థలాన్ని ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. అగ్రవర్ణ పేదలకు గురుకులం ఏర్పాటు చేస్తాం అని అన్నారు. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు, నూతన పైప్ లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, వాసవి కాలనీ అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, టూరిజం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, అమరవాది లక్ష్మీ నారాయణ , రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం గుప్తా, అన్నపూర్ణ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మంచుకొండ సురేందర్ గుప్తా, శరత్ , మురిశెట్టి శ్రీనివాస్, జగిని రమేష్ గుప్తా, శ్యామ్ గుప్తా, శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.

మలక్‌పేట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ నామినేషన్

నవతెలంగాణ - సంతోష్ నగర్



మలక్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. తర్వాత ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అక్బర్ నామ పత్రాలను రిటర్నింగ్ అధికారి కే వి.ఉపేందర్ రెడ్డికి అందజేశారు. అక్బర్ బాగ్‌లోని పార్టీ కార్యాలయం నుంచి నల్గొండ క్రాస్‌రోడ్డులోని రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి షేక్ అక్బర్..తన తండ్రి, పార్టీ సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి, సీపీఐ నాయకులతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అక్బర్ మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం మూడు పార్టీలు ఒక వైపు..కాంగ్రెస్ మరో వైపు ఉండి పోటీ చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఎంఐఎం, కాంగ్రెస్ మధ్యనే ఉంటుందన్నారు. మలక్‌పేట్ ప్రజలు ఈ సారి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారనే నమ్మకం ఉందన్నారు. ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన తర్వాత పార్టీ శ్రేణులతో కలిసి నియోజకవర్గంలోని ఆజంపురా చౌని, సైదాబాద్, అక్బర్‌బాగ్, మూసారాంబాగ్, ఓల్డ్‌మలక్‌పేట డివిజన్లలోని కాలనీలలో ర్యాలీ నిర్వహించారు.

పన్ను చెల్లించని

మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

- మలక్ పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్



నవతెలంగాణ - సంతోష్‌నగర్

పన్ను చెల్లించని మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మలక్ పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం అక్బర్ బాగ్‌లోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్పీ పవన్ కుమార్ ఆదేశాల మేరకు మలక్ పేట్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్మకాలకు తావు లేకుండా గట్టి నిఘా పెట్టామన్నారు. ఇటీవల చేపట్టిన తనిఖీల్లో 56 లీటర్ల లిక్కర్, 68 లీటర్ల బీరు, 754 లీటర్ల కల్లు పట్టుబడిందన్నారు. 22 కేసులు నమోదు కాగా 9 మందిని అరెస్ట్ చేసి, 35 మందిని బైండోవర్ చేశామని తెలిపారు.

సారా, గంజాయి, మత్తు పదార్థాలు, పన్ను చెల్లించని మద్యం అమ్మినా, నిల్వ చేసినా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి, మద్యం విక్రయిస్తున్నట్టు తెలిస్తే.. వెంటనే 1800-425-2523 టోల్ ఫ్రీ నంబరు లేదా మొబైల్ నెం. 87126 59641 ద్వారా ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నకిలీ మద్యం, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని గుర్తించడానికి 'వెరిట్' యాప్లో చెక్ చేసుకోవచ్చన్నారు. సమావేశంలో ఎక్సైజ్ ఎస్ఐ అనీస్ ఉద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది జాబ్ మేళా ఏర్పాటు చేస్తాం

- నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

వచ్చే ఏడాది భారీ ఎత్తున జాబ్ మేళాను ఏర్పాటు చేసి, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని యువకులు శ్రీకాంత్ రెడ్డి, సాయి ప్రభు, శ్రీనివాస్ రావు, రామకృష్ణ ఆధ్వర్యంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక యువత భవిష్యత్ ఎంతో మెరుగుపడిందని అన్నారు. గతంలో సరూర్ నగర్ స్టేడియం వెనుక ఉన్న స్థలంలో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు గుర్తుచేశారు. దాదాపు 108 కంపెనీలు(టెక్నికల్,నాన్ టెక్నికల్,ఐ.టీ, నాన్ ఐ.టీ)కంపెనీలు పాల్గొన్నాయని చెప్పారు. జాబ్ మేళా నందు ఉద్యోగం వచ్చిన వారికి అదే రోజు సాయంత్రం జాయినింగ్ లేటర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మళ్ళీ వచ్చే సంవత్సరం జాబ్ మేళా పెట్టి.. నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కావున యువత ఇతర పార్టీల వారి మాటలు నమ్మకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందన్నారు. అర్హులైన వారందరికీ ఉద్యోగం దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో కుంట్లూరు వెంకటేష్ గౌడ్, అనిల్ చౌదరి, కోసనం వెంకట్ రెడ్డి, సామ బుచ్చిరెడ్డి, గడ్డం మల్లేష్ గౌడ్, సుమన్ గౌడ్, రమేశ్ నాయుడు, కాజా శ్రీనివాస్, జక్కిడి రఘువీర్ రెడ్డి, రాఘవేంద్రరావు, యువత పాల్గొన్నారు.

శుభోదయం కాలనీలో చేరికలు..

నవతెలంగాణ - సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీకి చెందిన ఇతర పార్టీల నాయకులు గోరిగె శ్రీనివాస్ గౌడ్, గోరిగె సురేష్ గౌడ్, లోతుకుంట రఘుపతి గౌడ్, గోరిగె బాబు గౌడ్, వసంత్ కుమార్, విజయ్, కుమార్, ప్రవీణ్, నవీన్ సుమారుగా 200 మంది బుధవారం ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల.రఘుమారెడ్డి, సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి, డివిజన్ అధ్యక్షులు ముడుపు రాజిరెడ్డి, నాయకులు చీర తిరుమలేష్, సదానంద రెడ్డి, చేగొని మల్లేష్ గౌడ్, కొయ్యలకొండ సుధాకర్, జగదీష్ గౌడ్, టవర్ శ్రీను, శివ గౌడ్, చందు యాదవ్, అఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



11

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

గురువారం | నవంబర్ 09 2023 | www.navatelangana.com

సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్

వర్క్ షాప్ నిర్వహించిన ఐటీ విభాగం

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఐటీ విభాగం, విజ్‌వెన్ టెక్ మార్క్ ప్రయివేటు లిమిటెడ్ సహకారంతో "బిల్డ్ స్మాల్ ఆఫీస్ నెట్‌వర్క్" అనే అంశంపై ఒక-రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌లో రిసోర్స్ పర్సన్లు, సాంబ మూర్తి (సాంబ) పాల్గొన్నారు. జనరల్ మేనేజర్, రాజశేఖర్ కోలార్, ఇంజనీర్.

నెట్‌వర్కింగ్ టెక్నాలజీలో కవర్ చేసిన అంశాలు

- నెట్‌వర్కింగ్ ఎసెన్షియల్స్
- నెట్వర్కింగ్ పరికరాలు
- టీసీపీ/ఐపీ మోడల్
- ప్రోటోకాల్‌లు: ఐపీవీ4, ఏఆర్‌పీ, ఐసీఎంపీ, డీఎన్ఎస్, డీహెచ్‌సీపీ, హెచ్‌టీటీపీ, ఎస్ఎంటీపీ, పీఓపీ

హ్యాండ్-ఆన్ వ్యాయామం (4 గంటలు):

- సంస్థ అవసరాల ఆధారంగా ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేయడం మరియు అమలు చేయడం (బోధకుడు అందించినది)

వర్క్‌షాప్‌లో మొత్తం 60 మంది బోధనేతర సిబ్బంది, సీఎస్ఐఎస్ 15 మంది ఎంటెక్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

అధ్యాపక సమన్వయకర్తలు

1. ఎం. దీప్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐటీ
2. ఎం. శ్రీదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐటీ
3. డి.కె. వందన, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐటీ
4. కె. జయశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐటీ
5. డి. శ్రీ లక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీఎస్‌టీ

- జి రాఘవ రెడ్డి చైర్మన్
- జి. శ్రీవిద్య, ఉపాధ్యక్షురాలు
- డాక్టర్ కె. రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్
- డాక్టర్ ఎస్ .రామచరణ్ , ఐటీ హెచ్ ఓడీ.

నిమ్స్‌లో అంతర్జాతీయ రేడియోగ్రఫీ దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాగుట్ట నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో బుధవారం "అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం", "వరల్డ్ రేడియోగ్రఫీ" దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాదీ ఒక ముఖ్య భావన (థీమ్)తో ఈ ఉత్సవాలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది రోగ నిర్ధారణ, నిర్వహణలో రేడియాలజీ, రేడియోగ్రఫీ ముఖ్యమైన పాత్రను ప్రముఖంగా భావిస్తూ రోగులకు మద్దతుగా రేడియాలజిస్ట్‌లు, రేడియోగ్రాఫర్‌లు అనే థీమ్‌తో బుధవారం ఉదయం 9 గంటలకు ట్రామా సెంటర్ నుంచి మెయిన్ గేట్ వరకు "రేడియేషన్ సేఫ్టీ అవేర్‌నెస్ వాక్"ని నిర్వహించారు. తదుపరి నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిమ్స్ రేడియాలజీ విభాగం అన్ని హంగులతో, అధునాతన పరికరాలతో రోగ నిర్ధారణ పెట్టింది పేరు అని ప్రశంసించారు. సంస్థలో ప్రభుత్వ చేయూతతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఎక్విప్మెంట్‌ని సమకూర్చుకున్నామని, ఒకప్పుడు శస్త్ర చికిత్స సమయంలో ఉపయోగించే ఒకటి అర సి-ఆర్మ్‌లు ఉండేవని, వాటి కోసం శస్త్ర చిక్సలు ఆలస్యమయ్యేవి, ఇప్పుడు ప్రతి డిపార్టుమెంట్‌కి సి-ఆర్మ్ అందుబాటులో ఉన్నాయి. న్యూరో సర్జరీ విభాగంలో ఇటీవల 3 డీ సీ-ఆర్మ్ కూడా సమకూర్చుకున్నామని, తద్వారా ఆపరేషన్లు త్వరగా జరగడమే కాకుండా ఎక్కువ మందికి శస్త్ర చికిత్సలు చేయడం వీలైందని చెప్పారు. డిపార్టుమెంట్‌లో రెండు సీటీ స్కాన్ యంత్రాలు, రెండు ఎంఆర్ఐ యంత్రాలు, మామోగ్రఫీ, బోన్ డెన్సిటీ మెట్రీ ఎన్నో ఎక్స్ రే, మొబైల్ ఎక్స్ రే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. త్వరలోనే కొత్త డీఎస్ఏ అందుబాటులోకి రానున్నదని చెప్పారు. రేడియాలజీ డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ అనుకపూర్ మాట్లాడుతూ నిమ్స్ రేడియాలజీ ద్వారా రోగ నిర్ధారణల ఖచ్చితత్వం, వేగవంతమైన రోగ నిర్ధారణకి పెట్టింది పేరని, ఇమేజింగ్ టెక్నాలజీ దినదినాభివృద్ధి చెందడంతో ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికతను, కొత్త కొత్త యంత్రాలను సమకూర్చుకుంటూ నిమ్స్ రేడియాలజీ విభాగం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రేడియాలజిస్టులు, రేడియోగ్రాఫర్లు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నిరంతర అధ్యయన కార్యక్రమాల ద్వారా కొత్త పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రేడియాలజీ పరిధి కేవలం అనారోగ్యాలను నిర్ధారించడానికి పరిమితం కాకుండా చికిత్స పద్ధతులు డిజిటల్ సబ్ట్రాక్షన్, ఫ్లోరోస్కోపీ, సి-ఆర్మ్ పరికరాల సహాయంతో సాధ్యపడుతుందని తెలిపారు. చిన్న గాటు ద్వారా శరీరంలోని ఏ భాగానికైనా చేరుకుని వ్యాధి నిర్ధారణ, చికిత్స చేసే పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ కపూర్ తెలిపారు. నిమ్స్ వైద్య అనుబంధ వత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్, రేడియేషన్ సేఫ్టీ అధికారి శిరందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోగులు, వారి సంబధీకులు, ఇతర సిబ్బందిని రేడియేషన్ దుష్పరిణామాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనవసర రేడియేషన్ ఎక్స్పోజర్ ను తగ్గించడానికి ఏఎల్ఏఆర్ఏ (వీలైనంత తక్కువ రేడియేషన్ ఉపయోగించడం) సూత్రాన్ని వాడాలి అని తెలిపారు. రోగికి సేవలు అందించే క్రమంలో ఏమరపాటు ఉండకూడదని, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా రోగి భద్రత ప్రాముఖ్యత హైలైట్ చేస్తూ రేడియాలజిస్ట్‌లు, రేడియోగ్రాఫర్‌లు, విద్యార్థులు, రేడియేషన్ కార్మికులు సమాజానికి నాణ్యమైన సంరక్షణ, సురక్షితమైన ఇమేజింగ్ సేవలను అందించడానికి ఉత్తమ అభ్యాస మార్గదర్శకాలను అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ లీజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంత్ వీర్, రేడియాలజీ సీనియర్ ప్రొఫెసర్, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ జ్యోత్స్న, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ కష్టారెడ్డి, డాక్టర్ లక్ష్మీ భాస్కర్, నిమ్స్ పౌర సంబంధాల అధికారి సత్యగౌడ్, నిమ్స్ అనుసంధాన కర్త డాక్టర్ మార్త రమేష్, నిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ద్రాక్షాయిని, ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రవణ్, నిమ్స్ నర్సింగ్, ఫిజియోథెరపీ, వైద్య అనుబంధ వత్తి విజ్ఞాన కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయడానికి ఎదురుచూస్తున్న ప్రజలు

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ – హయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలు కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయడానికి ఎదురుచూస్తున్నారని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి మద్దతుగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎం.ఈ.రెడ్డి గార్డెన్స్ నందు బుధవారం సబ్బండ వర్గాల సంఘీభావ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సమాజమంతా సీఎం కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గెలిస్తేనే దేశానికి భవిష్యత్ ఉంటుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు దేశాన్ని పీడించే భూతాలుగా మారాయని విమర్శించారు. ఎంతసేపు ధర్నాల పేరిట, ప్రజా సమయాన్ని నాశనం చేస్తూ బీజేపీ కార్పొరేటర్లు ఇప్పటిదాకా ఏ అభివృద్ధి చేశారు..ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి ఎల్బీనగర్ అభివృద్ధికి ఏం పాటుపడ్డారని, ఎంపీ నిధులు ఏ కాలనీ కోసం ఖర్చు పెట్టారో నియోజకవర్గ ప్రజలకు జవాబు చెప్పాలని కోరారు. రేవంత్ రెడ్డి ఎప్పుడైనా వచ్చి ప్రజలను కలిసారా అని ప్రశ్నించారు. ఢిల్లీకి, గాంధీ భవన్‌కు చక్కర్లు కొట్టటం తప్పించి..ఎల్బీనగర్ నియోజకవర్గానికి కనీసం చుట్టంచూపుగానైనా వచ్చాడా నిలదీశారు. ఇప్పుడు కొత్త బిచ్చగాళ్లలా, కొత్త వేషాలతో లేని పోని గ్యారెంటీలతో ఓట్లు కోసం రోడ్ల మీద ఫ్యాషన్ పరేడ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వీళ్ల మాయమాటలు నమ్మి ఓటర్లు మోసపోవద్దని హితవు పలికారు. అలాగే ఇప్పుడు పోటీ చేస్తున్న ప్రత్యర్థి అభ్యర్థుల మీద 420 కేసులు ఇప్పటికే ఉన్నాయని ఆరోపించారు. నియోజక వర్గం సర్వతోముఖంగా అభివృద్ధి కోసం తానే కష్టపడి 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని..బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

'ఇంటా, బయట మహిళలపై ఆగని వేధింపులు'

నవతెలంగాణ – హయత్ నగర్

ఇంటా, బయట బాలికలు, మహిళలపై వేధింపులు ఆగడం లేదని డీసీపీ ఉషా విశ్వనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాచకొండ కమిషనర్ చౌహాన్ ఆదేశానుసారం రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు బుధవారం సీపీ క్యాంప్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడారు. మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 90 మందిని (మేజర్స్-51, మైనర్స్ -39) షీ టీమ్స్ అరెస్టు చేసినట్లు తెలిపారు. గత నెల అక్టోబర్ 1 నుండి 15 వరకు 121 ఫిర్యాదులు అందాయన్నారు. అందిన ఫిర్యాదులలో ఫోన్ల ద్వారా వేధించినవి-36 , వాట్సాప్ కాల్స్ %డ% ద్వారా - 31, సోషల్ మీడియా యాప్స్ ద్వారా - 29, నేరుగా-25.. వాటిలో క్రిమినల్ కేసెస్ -14, పెట్టి కేసెస్ -48, కౌన్సెలింగ్ - 33 కేసులు నమోదు చేశామన్నారు.

కన్న తండ్రే కాలయముడై..

బీఎన్‌రెడ్డిలో నివాసం ఉంటున్న బాలిక హాస్టల్ ఉంటూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఆ బాలిక చదువుతున్న కాలేజీలో రాచకొండ షీ టీమ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన తర్వాత..బాధితురాలు షీ టీమ్స్‌ను సంప్రదించింది. తనకు తన తండ్రి వలన జరుగుతున్న అత్యాచారం గురించి తెలిపింది. ఆ బాలిక 11 సంవత్సరాలు ఉన్నప్పటినుండి ఆమె సొంత తండ్రి అత్యాచారం చేస్తున్నాడని తెలిపింది. ఈ మధ్యలో తను హాస్టల్లో చేరిన తర్వాత కూడా ఇంటికి తీసుకెళ్లి మరి తనపై అత్యాచారం చేసి, మళ్ళీ తీసుకొచ్చి హాస్టల్ లో దింపేవాడని వాపోయింది. ఈ విషయమై మీర్ పేట్ పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి, నేరస్థున్ని అరెస్టు చేసి జైలుకి పంపడం జరిగింది.

క్విక్ లైవ్ యాప్ ద్వారా మహిళను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు..

వనస్థలిపురం ఏరియాలో నివాసముండే ఒక మహిళ. ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుంది. ఆమెకు క్విక్ లైవ్ యాప్ ద్వారా ఒక వ్యక్తి పరిచయం అయి సందేశాలు(మెసేజ్)



పంపించాడు. ఈ యాప్ ద్వారా ఆమె ఫోటోలు తీసుకొని, ప్రేమ పేరుతో వేధించడం ప్రారంభించాడు. విసుగుచెందిన బాధితురాలు ఈ విషయాన్ని షీ టీమ్-వనస్థలిపురంను సంప్రదించగా..నిందితున్ని అదుపులోకి తీసుకొని వనస్థలిపురం పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేశారు.

స్నాప్ చాట్ యాప్ ద్వారా మహిళను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు..

నాచారంలో నివాసముండే ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినికి ఆమె ఉపయోగిస్తున్న స్నాప్ చాట్ యాప్‌కు గుర్తుతెలియని వ్యక్తి నుండి స్నాప్ చాట్ యాప్ ద్వారా మెసేజ్ వచ్చాయి. వాటికి ఆమె స్పందించకపోవడంతో నిందితుడు ప్రేమ పేరుతో వేధించడం ప్రారంభించాడు. బాధితురాలు స్పందించక పోవడంతో నిందితుడు ఆమె ఫోటోస్ ను సదరు యాప్ ద్వారా హాక్ చేశాడు. ప్రేమించకపోతే ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. ఈ విషయాన్ని సీ టీమ్- మల్కాజ్ గిరి ని సంప్రదించగా.. నిందితున్ని అదుపులోకి తీసుకొని నాచారం పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

ప్రేమ పేరుతో వేధిస్తున్న తోటి విద్యార్థి అరెస్టు..

సరూర్ నగర్‌లో నివాసముండే ఒక యువతికి తన ఒకప్పటి క్లాస్మేట్ నిందితుడు తనతో గతంలో ఫ్రెండ్ షిప్, ప్రేమ అంటూ కొద్ది రోజులు తిరిగి, సమయంలో తనతో ఫోటోలు, వీడియోలు దిగినాడు. తరువాత వేధించడం మొదలు పెట్టాడు. దీంతో ఆమె షీ టీమ్ ఎల్బీనగర్‌ను సంప్రదించగా.. నిందితున్ని అదుపులోకి తీసుకొని సరూర్ నగర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేశారు.

ప్రేమ పేరుతో తోటి ఉద్యోగిని వేధిస్తున్న వ్యక్తి అరెస్టు (వర్క్ ప్లేస్ హరాస్మెంట్)..

మేడిపల్లిలో ఉంటున్న మహిళ ఒక హొటల్ లో మేనేజర్‌గా పని చేస్తుంది. తోటి ఉద్యోగి ఆమెను ప్రేమ పేరుతో వేధించి అసభ్యకరంగా ప్రవర్తించగా.. ఆమె ఈ విషయమై షీ టీమ్ మల్కాజ్ గిరిని సంప్రదించగా.. నిందితున్ని అదుపులోకి తీసుకొని మేడిపల్లి పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేశారు.

విద్యార్థినిని వేధిస్తున్న ఆటో డ్రైవరు అరెస్టు..

జవహర్ నగర్‌లో నివాసం ఉంటున్న బాలిక తన పరీక్షల కోసం ప్రతిరోజు ఆటోలో వెళ్లి వచ్చేది. ఆమె ఫోన్ నెంబర్ తీసుకొని ప్రతిరోజూ ఫోన్ కాల్స్ చేస్తూ ఆమెని కించపరుస్తూ రూ.30 వేలు ఇవ్వాలని లేదా తనతో పడుకోవాలని వివిధ పదజాలంతో అసభ్యంగా మాట్లాడేవాడు. దీంతో ఆమె షీ టీమ్ కుషాయిగూడని సంప్రదించగా..నిందితున్ని అదుపులోకి తీసుకొని జవహర్ నగర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

ప్రేమ పేరుతో వేధింపులు..

యాదగిరిగుట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న యువతికి ఆమె స్నేహితుడు చనువుగా ఉంటూ ఫోటోలు, వీడియోలు దిగాడు. తరువాత తనతో సబంధం పెట్టుకోవాలని లేకపోతే తను చెప్పిన చోటికి రావాలని ఒకవేళ రాకపోతే ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. ఈ విషయమై షీ టీమ్ భోనగిరిని సంప్రదించగా..నిందితున్ని అదుపులోకి తీసుకొని యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

అవగాహన కార్యక్రమం..

గత నెల అక్టోబర్ 1 నుండి 15 వరకు షీ టీమ్స్ రాచకొండ 47 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి , 7680 మందికి మహిళా చట్టాలు, ఇతర చట్టాలపై అవగాహన కల్పించామన్నారు.

మెట్రో-రైల్ డెకాయ్ ఆపరేషన్..

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైల్లలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, మహిళా కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (07) మందిని పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది.

డెకాయ్ ఆపరేషన్..

షీటీమ్ కుషాయిగూడ, కుషాయిగూడ ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి..రోడ్డు మీద వెళ్తున్న మహిళను, ఆడపిల్లలను వేధిస్తూ, ఇబ్బందులకు గురిచేస్తున్న 25మంది పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి, కౌన్సెలింగ్ చేయడం జరిగింది. అలాగే వనస్థలిపురం, మల్కాజ్గిరి ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి..10 మంది చొప్పున అదుపులోకి తీసుకొని, వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు.

షీటీమ్ ఇబ్రహీంపట్నం జాపల్ గ్రామం, మంచాల మండలం ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి..స్కూల్ ప్రాంతంలో విద్యార్థులను వేధిస్తున్న 5 మందిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే షీ టీమ్స్‌ను, రాచకొండ వాట్సాప్ ద్వారా నెంబర్ 8712662111 ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ పరశురాం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్,శాంతిప్రియ, శ్యామల గౌరి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

బాలాజీనగర్‌లో డిప్యూటీ మేయర్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 11వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 11వ డివిజన్‌లో బాలాజీ నగర్‌లో బుధవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ రవి కిరణ్‌తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ బలపర్చిన బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద ని రాబోయే ఎన్నికలో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



● కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు దూసుకుపోతోందని, తొమ్మిదిన్నరేండ్లలో తమ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపుకు చేస్తున్న విజ్ఞప్తులకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ బుధవారం భరత్ నగర్ కాలనీ పరధిలోని ఎస్.పి. నగరలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయం అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని జనం విశ్వసిస్తున్నారని, గులాబీ పార్టీకి ఓటు వేస్తామని ముక్తకంఠంతో ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, డివిజన్ జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, బిక్షపతి నేత, విజయ్ కుమార్ రఘుపతి రెడ్డి, సురేష్ నాయుడు, వేణు, ప్రసాద్ రెడ్డి, సాంబశివ రెడ్డి, భాగ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన అరికెపూడి గాంధీ



● ర్యాలీగా బయలుదేరిన అభిమానులు కార్యకర్తలు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆరేకపూడి గాంధీ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం వివేకానంద నగర్‌లోని తన నివాసం నుండి భారీ డప్పు చప్పుళ్ళు, బ్యాండ్‌తో పెద్ద ఎత్తున బైక్, కారు ర్యాలీగా బయలుదేరి దారిలోని వివేకానంద నంద నగర్‌లోని రామాలయం, హైదర్ నగర్‌లోని విజయదుర్గ మైసమ్మ టెంపుల్ గంగారంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందానగర్‌లోని అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. అమ్మవారి వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు చేశారు. లింగంపల్లిలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి జోనల్ కార్యాలయానికి చేరుకుని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం, నాగేందర్ యాదవ్, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి రోజాదేవీ రంగరావు, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలతో కలిసి రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించాబోతుందని, కేసీఆర్‌కి కానుకగా ఇస్తామని అరెకపూడి గాంధీ ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● కె.యం. ప్రతాప్, కేపీ. విశాల్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హన్మంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ అన్నారు. 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలో నిర్వహించినటువంటి కాంగ్రెస్ పార్టీ సభలో, కుత్బుల్లాపూర్ గ్రామం, జయరాం నగర్, ఇంద్ర సింగ్ నగర్, ప్రశాంత్ నగర్, న్యూ ప్రశాంత్ నగర్ నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 400 మంది, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు కె.యం.ప్రతాప్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ..పేదవారికి వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిని కుత్బుల్లాపూర్ గ్రామానికి తీసుకు వస్తే, దానిని కూడా ఇక్కడి నుంచి తరలించే ప్రయత్నంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఉన్నారన్నారు. అభివృద్ధిలో, సంక్షేమ పథకాలు పేదవారికి అందజేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు. ఇలాంటి ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్పాలంటే ఈ



నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసీ, కొలను హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సూరి, పండు, సునీల్, ఉత్తేజ్, వంశీ, బాబా, రాజేష్ గౌడ్, శివ యాదవ్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణారావును అఖండ మెజారిటీతో గెలిపించాలి



● కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును తిరిగి అఖండ మెజారిటీతో గెలిపించాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని వసంత్ నగర్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కృష్ణారావుని గెలిపించాలని ప్రతి ఇంటికీ తిరుగుతూ జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ మహానగరం వచ్చి ఎంతో ప్రశాంతమైన జీవనం గడుపుతున్న ప్రజలకు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉండి నేనున్నానంటూ భరోసా కల్పించారన్నారు. తమ వ్యాపారాలు ఉద్యోగాలు వంటి వృత్తుల్లో ఉన్న వారందరికీ శాంతిభద్రతలు కల్పిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి తిరిగి మళ్లీ పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, రాజేష్, సాయి శ్రీనివాస్, పాతూరి గోపి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



జీడిమెట్ల 132 డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనిలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ బుధవారం కాలనీ వాసులతో సమావేశమై, ప్రచారం చేపట్టారు. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చి, తనను గెలిపించాలని ప్రజలను కోరారు. రెండుసార్లు టబీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అవకాశం ఇచ్చామని, ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కి తమ మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని కాలనీ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సర్వేలన్నీ కుత్బుల్లాపూర్‌లో బీజేపీ గెలుస్తుందని చెప్తున్నాయన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి



● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సీఎం కేసీఆర్ మీ అహంకార నియతృత్వ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బేగంపేట్ డివిజన్‌లో అల్లం తోట, మయూరి మార్గం ద్వారా ఆర్కే టవర్ ద్వారకాదాస్, చికోటి గార్డెన్ ప్రాంతంలో ఇంటింటా తిరుగుతూ సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పిట్టాకథల పీహెచ్చి చేసిన కేసీఆర్ బీసీ బంధు అన్నావు కదా ఈ డివిజన్‌లో ఎంతమందికీ ఇచ్చావని ప్రశ్నించారు. మీ గ్రౌండ్ 70 శాతం ఖాళీ అయిందని, ఈ ఎలక్షన్ తరువాత మీకు విశ్రాంతి ఇవ్వబోతున్నారన్నారు. మా పార్టీ ప్రజల ఉత్సహం చూసి బీఆర్ఎస్ నాయకుల గుండెలో రైలు పరుగేతుతున్నాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని హక్కున చ్చేర్చుకొని బండి రమేష్ కు హరతులతో స్వాగతం పలుకుతుంటే ఓర్వలేక కరెంట్ తీసివేయడం మా మీటింగ్‌లలోకి మీ గుండాలను పంపించి ప్రజలను భయందోళనకు గురించేస్తున్నారని, మీ అరాచకం ఈ నియోజకవర్గంలో బండి రమేష్ ఉన్నంతవరకు మీ ఆటలు సాగవు అని హెచ్చరించారు. మా కాంగ్రెస్ కుటుంబలు గల్లీ నుండి ఢిల్లీ దాక ఉన్నాయని, మాపార్టీ అధిష్టానం కన్ను ఎర్ర చేస్తే మీకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు నాయకులు రమేష్, సురేష్ మహిళా నాయకులు రమాదేవి, మహిళా కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బుధవారం చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిర్వహించిన చేరికల కార్యక్రమంలో 129 - సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన దాదాపు100 మంది యువకులు కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతోపాటు యువకుల పాత్ర ఎంతో కీలకమన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధిని కొనసాగించేం దుకు బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తూ హ్యాట్రిక్ విజయాన్ని అందించేందు కు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు : జి. ఎల్లేష్, శివకృష్ణ, ఉమేష్, సాయి, శ్రీనాథ్, వసంత్, ప్రశాంత్, ఫణి, యోగి, వంశీ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్, బీజేపీలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గత ప్రభుత్వాలు ఎప్పుడైనా నగరంపై దృష్టి సారించాయా
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవ తెలంగాణ-అంబర్‌పేట:

గత ప్రభుత్వాలు హయంలో తెలంగాణ రాష్ట్రాన్ని నగరాన్ని పట్టించుకున్న దాఖలు లేవని నేడు ఇది చేస్తాం.. అది చేస్తాం.. అనే వారి మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మూడోసారి రాష్ట్రంలో రెండోసారి అంబర్‌పేట లో కాలేరు వెంకటేష్‌ని గెలిపించాలన్నారు. బుధవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని గజానంద్ గడ్డలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి ఇంటింటి పాదయాత్ర నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు మరోసారి ప్రజలు కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. గతంలో ఎన్నడూ జరగనటువంటి అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఎంతో సుపరిపాలన అందించాలని గతంలో సౌకర్యాలు లేక ప్రజలు ఎన్నో అవస్థలు పడిన రోజులు ఉన్నాయని గుర్తు చేశారు. మరోసారి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకువచ్చినప్పుడే ప్రజలు సంక్షేమ పథకాలను పొంది అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్ కె.పద్మావతి దుర్గ ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు మోరా శ్రీరాములు ముదిరాజ్, పులిజాల గెలవయ్య, అడ్వకేట్ మధు సూధన్ రెడ్డి, దిలీప్, వెంకట్ మిర్యాల రవీందర్, కనివేటా నర్సింగ్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

'మోడీ విధానపరమైన ప్రకటన చేయాలి'

- భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ ద్రోహుల చేతిలో తెలంగాణ రాష్ట్రాన్ని పెట్టొద్దని భారత లోక్ దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు. బీసీ బిల్లు కుల గణనపై ప్రధాని మోడీ విధానపరమైన ప్రకటన చేయాలని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తొమ్మిదిన్నర ఏళ్ల బిజెపి పాలనలో నిత్యావసర ధరలు పెంచి సామాన్యుడికి చుక్కలు చూపించారని ఆరోపించారు. తెలంగాణలో ఓట్ల కోసం మోడీ బీసీ నినాదాన్ని ఎత్తుకున్నాడని, దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగలేదన్న కేంద్ర మంత్రుల ఆరోపణలను తెలంగాణ సమాజం సహించబోదన్నారు. నిజాయితీగా పని చేస్తున్న వారికే పట్టం కట్టాలని సూచించారు. సంపదను పెంచి పేదలకు పంచుతున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసి ప్రతిపక్ష పార్టీల కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మంగలి బల రాం, గోవర్ధన్ ముదిరాజ్, మహమ్మద్ రఫీ, బాలరాజ్ గౌడ్, సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

'రైతులకు చెందిన 4,500 వ్యవసాయ భూములు కబ్జా'

- ముస్లిం మహిళల ఆరోపణలు అవాస్తవం
- అబుదాకర్ పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలి : రత్నాకర్ రెడ్డి డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కరీంనగర్ జిల్లా, రేకుర్తి మండలానికి చెందిన కొంత మంది ముస్లిం మహిళలు ఇటీవల తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని, దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కరీంనగర్ వాసి రత్నాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాల క్రితం టర్కీ నుండి వలస వచ్చిన షేక్ ఫ్యామిలీ కరీంనగర్‌లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. అయితే కరీంనగర్ చుట్టు పక్కల మండలాల్లో సర్వే నంబర్.194, మరికొన్ని సర్వే నంబర్లతో 400 నుండి 500 మంది రైతులకు చెందిన 4,500 వ్యవసాయ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. ఈ విషయంపై 1996లో వచ్చిన కలెక్టర్, ఆ తరువాత వచ్చిన కలెక్టర్లు ఈ భూమి కబ్జా చేసినట్లు తేల్చి హైకోర్టుకు నివేదిక ఇచ్చారని ఆయన వెల్లడించారు. దీంతో హైకోర్టు 2022లో తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. షేక్ ఫ్యామిలీకి చెందిన వ్యక్తి అబుదాకర్ అలీయాస్ ఖలీద్ తనకున్న పలుకుబడితో తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టుల నుండి స్టేలు తీసుకువచ్చి ఆ భూముల రైతులను భయ భ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. భూములు పోతాయనే భయంతో కొంత మంది ముస్లిం మహిళలతో రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ అనుచరుడు అంటూ కుల రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. ఈ విషయంపై ప్రభుత్వం జోక్యం చేసుకుని, వెంటనే అబుదాకర్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

వైబ్రంట్ హార్ట్‌లో మైసన్ సియా గ్రాండ్ ప్రదర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

గృహాలంకరణ రంగంలో ఐశ్వర్యానికి ప్రతీకైన మైసన్ సియా, హైదరాబాద్ నడిబొడ్డున తన సరికొత్త స్టోర్‌ను ఆవిష్కరించింది. విలాసవంతమైన జీవనం అందించే దిశగా గృహాలను అలంకరించడానికి కట్టుబడి ఉన్న మైసన్ సియా నివాసాలను సుందర శైలిలో పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉంది. బంజారాహిల్స్‌లో స్టోర్‌ను ఘనంగా ప్రారంభించడం హైదరాబాద్‌లో విలాసవంతమైన కొత్త శకానికి నాంది పలికింది. 3వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ స్టోర్ ప్రపంచంలోని అత్యుత్తమ గృహాలంకరణకు అద్భుతమైన శ్రేణిని ప్రదర్శిస్తుంది. ప్రతి ఒక్కటీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రముఖ లగ్జరీ అటెలియర్‌ల నుంచి ఆలోచనాత్మకంగా ఎంపిక చేయబడింది. ఈ సందర్భంగా మైసన్ సియా వ్యవస్థాపకుడు ప్రతిక అగర్వాల్ మాట్లాడుతూ "హైదరాబాద్ ఎల్లప్పుడూ విలక్షణకు, వివేచనాత్మకతకు చక్కని అభిరుచి గల నగరం. ఇక్కడ స్టోర్‌ను తెరవాలనే మా నిర్ణయం, జీవితంలోని అత్యుత్తమ విషయాల పట్ల నగర ప్రశంసలపై మా నమ్మకానికి నిదర్శనం. విలాసవంతమైన గృహాలంకరణ అద్భుతాలను జాగ్రత్తగా ఎంపిక చేయడంతో, మేం కేవలం దుకాణాన్ని తెరవడం మాత్రమే కాదు, హైదరాబాద్‌కు అర్థమైన ఆనందం, అధునాతన యుగాన్ని మళ్లీ పరిచయం చేస్తున్నాం" అని తెలిపారు.



అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు జై కుమార్ నగరానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవ తెలంగాణ-అంబర్‌పేట:

'రాష్ట్ర సాధనకు ఎందరో యువకులు ప్రాణ త్యాగం'

- భారత్ పబ్లిక్ వెల్ఫేర్ పార్టీ చైర్మెన్ టి.ఎన్.దాస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉజ్వల భవిష్యత్ కలిగిన యువకులు తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసి వారి కుటుంబాలకు ఎంతో నష్టం చేశారన్నారు. అందుకు వారికి భారత్ పబ్లిక్ వెల్ఫేర్ పార్టీ ఒక్కొక్కరికి రూ.1 కోటి ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలుగు భాషను అధికార భాషగా చేస్తామన్నారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భారత్ పబ్లిక్ వెల్ఫేర్ పార్టీ చైర్మన్ టి.ఎన్.దాస్ మాట్లాడుతూ 2023వ ఎన్నికల ప్రణాళిక విడుదల చేస్తున్నామని, ప్రతి జిల్లాలో పత్రిక విలేకర్లకు ఇండ్లు కట్టించి ఇస్తామని, పేదవారు చనిపోతే గ్రామాల్లో రూ. 20 వేలు పట్టణాలల్లో రూ.30 వేలు అదే రోజు ఇవ్వనున్నట్లు తెలిపారు. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామన్నారు. ప్రభుత్వ ఆఫీసులో పనులకై లంచాలు ఇచ్చే వారిని పట్టిస్తే ఉద్యోగికి నగదు బహుమతి ఇస్తామన్నారు. మొబైల్ కోర్టులు ఏర్పాటు చేస్తామని, పిడుగులు పడి చనిపోతే బాధితుని కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ జనరల్ సెక్రటరీ సంగం జగదీశ్వర్ పాల్గొన్నారు.

బీసీ ముఖ్యమంత్రి నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- సామాజిక సమీకరణలు చేయాలని మోడీ ఆదేశించారు
- ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్



నవతెలంగాణ-అంబర్‌పేట:

బీసీ వర్గాలను సంఘటితం చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని మోడీ ఆకాంక్షించారని, ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ తెలిపారు. రాష్ట్రంలో బీసీల్లో సామాజిక వర్గాల వారిగా సమీకరణలు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌లను ఆదేశించినట్లు చెప్పారు. బీసీ ముఖ్యమంత్రి నినాదాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ఆదేశించినట్లు తెలిపారు. అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్, యాదవ, కురుమ, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలిలతో పాటు గ్రామాల్లో అత్యంత ప్రభావం చూపే నాయి బ్రాహ్మణ, రజక, వడ్డెర, విశ్వకర్మ కులాల వివరాలను తాను ప్రధాని మోడీ దృష్టికి తీసుకువచ్చి నట్లు చెప్పారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సామాజిక సమీకరణల ద్వారానే అత్యధిక సీట్లు సాధించగలిగామని తెలిపారు. ఇదే పంథాను ఈ ఎన్నికల్లో కొనసాగించి బీజేపీ అత్యధిక స్థానాలు గెలిచేలా కృషి చేయాలని మోడీ ఆదేశించినట్లు పెరిక సురేష్ వివరించారు.

చేయి గుర్తుకే ఓటు వేయాలి..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి మొగిలి సునీత ప్రజలను కోరారు. బుధవారం గోషామహల్ నియోజకవర్గంలోని ఓటర్లను కలిసి చేయి గుర్తుకే ఓటు వేయాలని కోరారు. తనను గెలిపిస్తే గోషామహల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ్ గోకరన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ సింగ్, మహిళా నాయకురాలు ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్‌లో ఓ నిరుద్యోగి నూతనంగా ఏర్పాటు చేసుకున్న టీ పాయింట్ ను మంగళవారం బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, నరేష్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

కారు గుర్తుకు ఓటేసి సబితాఇంద్రారెడ్డిని గెలిపించుకుందాం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుందామని. కో ఆప్షన్ సభ్యులు గుర్రం ప్రసన్నా వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కాలనీవాసులకు తెలుపుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నందినేని నరేందర్ రెడ్డి, ప్రమోద్ కోటార్, వెంకటచారి, శ్రీనివాస చారి, మహిళా నాయకురాలు శృతి, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

నిమ్స్ యాంటీ మైక్రోబయల్ పాలసీ విడుదల



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో బుధవారం క్లినికల్ ఫార్మకాలజీ అండ్ థెరప్యూటిక్స్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ పి.ఉషారాణి మార్గదర్శకత్వంలో రూపొందించిన నిమ్స్ యాంటీమైక్రోబయల్ పాలసీని విడుదల చేశారు. ఈ పాలసీని అధికారికంగా తెలంగాణ ప్రభుత్వ, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారి రిజ్వీ, తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ ఎన్.బీరప్ప, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ విడుదల చేశారు. ఈ సమగ్ర విధానం నిమ్స్ యాంటీబయోగ్రామ్ ఆధారంగా అభివద్ధి చేశారు. ప్రస్తుతం నిమ్స్‌లో సేవలందిస్తున్న అన్ని ప్రత్యేకతలకు ఎంపిరిక్ యాంటీమైక్రోబయల్ సిఫార్సులను కవర్ చేసింది. పాలసీలోని సాక్ష్యం ఆధారిత సిఫార్సులు యాంటీమైక్రోబయాల్స్ హేతుబద్ధమైన వినియోగాన్ని ప్రోత్సహిస్తాయని రిజ్వీ అభిప్రాయపడ్డారు.

ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ భీరప్ప మాట్లాడుతూ రోగుల సంరక్షణను ఆప్టిమైజ్ చేసేందుకు నిరంతర నిఘా అవసరమన్నారు. యాంటీ మైక్రోబయల్ రెసిస్టె న్‌తో పోరాడేందుకు యాంటీబయా టిక్స్‌ను తెలివిగా ఉపయోగించాల్సిన అవసరం ఉంద న్నారు. సీనియర్ ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ పి.ఉషారాణి మాట్లాడుతూ ఈ మార్గదర్శకాల ను సరిగ్గా అమలు చేయడం వల్ల రోగుల సంరక్షణను మెరుగు పరచడం, అనారోగ్యం, మరణాలను, యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా ఉంటుందన్నారు. డీన్, మెడికల్ సూపరింటెం డెంట్ మాట్లాడుతూ ఈ అత్యంత ఉపయోగక రమైన యాంటీమైక్రోబయల్ యూసేజ్ గైడెన్స్ డాక్యుమెంట్‌ను తీసుకురావడంలో డిపార్టుమెం ట్ చేసిన అపారమైన కృషిని అభినందించారు.

వెటర్నరీ డాక్టర్లకు ఇంటర్నేషల్ ట్రైనింగ్



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట మండలంలోని ఈ.ఎం.ఆర్.ఐ కార్యాలయంలో బుధవారం జరిగిన ఇంటర్నేషల్ వెటర్నరి డాక్టర్స్ ట్రైనింగ్‌లో పాల్గొన్న అమెరికా విస్కాన్సిస్ యూనివర్సిటీ వెటర్నరీ డాక్టర్లు, తెలంగాణ రాష్ట్రానికి అమెరికా వెటర్నరీ డాక్టర్లు వచ్చి ఇక్కడి పశు వైద్య విధానంపై తెలుసుకొని, కొన్ని రకాల వ్యాధుల నివారణకు ఎలాంటి వైద్యం అవసరం అనే విషయాలపై పరిశీలన చేశారు. కొన్ని గ్రామాలలో తిరిగి పశువులకు తెలంగాణలో వచ్చే వ్యాధుల, నివారణకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారో దగ్గర నుంచి పరిశీలించారు. అమెరికాలో ఉండే పశు వైద్య విధానాన్ని ఇక్కడ కూడా అందుబాటులోకి తేవాలని వారు సూచించారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పశు సంచార వైద్య సేవలను వారు ప్రశంసించారు. మొబైల్ అంబులెన్స్ వాహనంలో రైతు ఇంటి దగ్గరకు వెళ్లి, అక్కడే పశువులకు వైద్యం అందిస్తున్నా తెలంగాణ రాష్ట్ర పశు వైద్య సేవలను అభినందించారు. కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ డాక్టర్లు, అమెరికా వెటర్నరీ డాక్టర్లు, డాక్టర్. రాయ్, మరియు తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భాగీష్ మిస్రా తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లోకి ఎడ్ల పరమేశ్వర్



నవతెలంగాణ-ఉప్పల్

కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధికి, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ఆకర్షితులై బీఎస్పీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎడ్ల వాణీపరమేశ్వర్ మాస శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తామని బండారి లక్ష్మారెడ్డి భరోసానిచ్చారు.

చౌదరిగూడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-ఘట్కేసర్

చౌదరిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాద్రి టౌన్‌షిప్‌లో బుధవారం కట్ట ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఘట్కేసర్ మండల అధ్యక్షుడు కర్రే రాజేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దం ఈశ్వర్, ముద్దం రాజు, ముద్దం లక్ష్మాన్‌లు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి కేక్‌కట్ కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో మండల్ కోశాధికారి అనిల్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ కుమార్, శ్రావణ్, ఎస్టీసెల్ ప్రెసిడెంట్, వార్డు సభ్యుడు సుధాకర్, నర్సింగరావు, నాగేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహ, మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి మసూద్, ధనరాజ్, భాస్కర్, వంశీ, సందీప్, శేఖర్, జగదీష్ తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణ చేసే వరకూ పోరాటం

నవతెలంగాణ - ధూల్‌పేట్

ఎస్సీ వర్గీకరణ చేసేంతవరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. జియాగూడ డివిజన్ ఇందిరానగర్ అదిజాంభవ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ వద్ద మాదిగ కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేస్తేనే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉంటాయన్నారు. దీనికై ఈ నెల 11వ తేదీన ఎమ్మార్పీఎస్ తలపెట్టిన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే విశ్వరూప మహాసభకు మాదిగ కులస్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తాం



▸ సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీ. ఎస్. బోస్

నవతెలంగాణ-కాప్రా

నిశబ్ద విప్లవంతో కారు టైరు పంక్చర్ ఖాయమని, ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటామని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఎస్. బోస్ పిలుపునిచ్చారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు, అనంతరం సీపీఐ, కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా అభివాదం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఈ ఎన్నికలు అవినీతికి, అభివృద్ధి కి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా ప్రజలు ఇప్పటికే సమాధానం చెప్పడానికి ఓటు అనే ఆయుధంతో సిద్ధంగా ఉన్నారని ఉద్ఘాటించారు. ప్రజా ఉద్యమాల మాటున గద్దెనెక్కిన బీఆర్ఎస్ ప్రజా ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందినట్లు వారు ధ్వజమెత్తారు. కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు అన్ని వర్గాల వారు బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుకు విసిగిపోయారని వారు అన్నారు.ఈ అసెంబ్లీ ఎన్నికల తో బీఆర్ఎస్ ఇంటికి పోవడం కాయమని, భారత కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డికి సీపీఐ ఉప్పల్ నియోజకవర్గం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఎన్నికల ప్రచారంలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు స్పష్టంచేశారు.అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శ్రేణులు నాకు మద్దతు తెలపడం మరింత ఉత్సహాన్ని రెట్టింపు చేసిందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న అన్ని సమస్యలపై నిర్దిష్టమైన విధానాల ద్వారా పరిష్కరిస్తానని, అందుకే ఈ ఎన్నికలలో ప్రజలు తనకు అవకాశం కల్పించాలని వారు అభ్యర్థించారు.ఈ సమావేశంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాఘవరెడ్డి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్,సీపీఐ కాప్రా పట్టణ కార్యదర్శి లక్ష్మీ నారాయణ,సీపీఐ నియోజకవర్గ నేతలు ఎల్లేష్,నర్సింహా,భిక్షపతి ,నర్సింగరావు,బాబు రావు, మిరియాల సాయిలు,కృపాకర్, పరమేష్, సాయిలు,రజిని, ఏఐ ఎస్ ఎఫ్ నేతలు మహేష్, రాకేష్, దుర్గా ప్రసాద్, సద్దాం లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారు



నవతెలంగాణ-నాగోల్

ఆర్యవైశ్యులకు కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని కొత్తపేట, వాసవీ కాలనీ ఆధ్యాత్మిక కేంద్రంలో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు మల్లేశం, బోగ్గారపు దయానంద్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల కోసం సీఎం కేసీఆర్ ఏం చేస్తున్నారో వివరించారు. చరిత్రలో ఇతర పార్టీలన్నీ ఆర్యవైశ్యులను అవసరానికి మాత్రమే వాడుకున్నాయన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ఒకరికి ఎమ్మెల్యే, ఒకరికి ఎమ్మెల్సీ, నలుగురుకి కార్పొరేషన్ చైర్మెన్ పదవులు, మున్సిపల్ ఎన్నికల్లో 11 మున్సిపల్ చైర్మెన్లు, టీటీడీ బోర్డు మెంబర్, వరంగల్ మేయర్, దేవాలయాల చైర్మెన్లు, మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవులు ఆర్యవైశ్యులకు ఇచ్చారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (ఈడబ్ల్యూఎస్) 10 శాతం అమలు చేసేందుకు సిద్దమయ్యారన్నారు. కార్యక్రమంలో అమరవాది లక్ష్మీ నారాయణ , చంద్రయ్య కాలనీ సభ్యులు బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

ఇండ్లను కూల్చివేస్తే అధికారులు, ప్రభుత్వంపై యుద్ధం చేస్తాం

- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఇండ్లను కాపాడుకోవడానికి అవసరమైతే అధికారులు, ప్రభుత్వంతో యుద్ధమే చేస్తామని స్వామివివేకానందనగర్ కాలనీలోని ఇండ్లను తొలగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ. పావని వినయకుమార్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని స్వామివివేకానందనగర్ కాలనీలో బీజేపీ నాయకులతో కలిసి సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ఈసందర్భంగా స్థానికులు వడ్డెపల్లి ఆనంద రావు భారతి, అన్నపూర్ణ, బుచ్చమ్మ, సుగుణ, హజ, రేఖ, సౌమ్య, ఎల్లం, పి.జాన్ తదితరులు కార్పొరేటర్ తో మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్నామన్నారు. ఇక్కడ 23 ఇండ్లు ఉన్నాయని తెలిపారు. అయిదు ఇండ్లు రిజిస్ట్రేషన్ కూడా అయ్యాయన్నారు. అన్ని ఇండ్లవారు ప్రాపర్టీ టాక్, కరెంట్, మంచినీటి కనెక్షన్లు కలిగి ఉన్నారని బిల్లులు సైతం చెల్లిస్తున్నారని తెలిపారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ సర్కిల్ 15 టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తమ కాలనీకి వచ్చి రెండురోజుల్లో ఇండ్లు ఖాళీ చేయాలని లేదంటే కూల్చివేస్తామని హెచ్చరించి పోయారని గోడున విలపించారు. తాము తమ ఇండ్లను వదులుకునే ప్రశ్నేలేదని తమ ఇండ్లను కాపాడాలని వారు కార్పొరేటర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పావని వినయకుమార్ మాట్లాడుతూ ఈ కాలనీ ఇండ్ల సమస్య ఇప్పటికే కోర్టులో ఉందని కోర్టు కేసులో ఉండగా ఎలా మున్సిపల్ వారు వచ్చి ఇండ్లు కూల్చేస్తాం. పైనుంచి ఆర్డర్స్ అంటూ ఎలా బెదిరిస్తారని మండిపడ్డారు. స్వామి వివేకానందనగర్ కాలనీని కాపాడుకోవడానికి ఎంతకైనా తెగిస్తామని ఆమె తెగేసి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటాం. ఇండ్లు తొలగిస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఎవరికో మేలు చేయడం కోసం కాలనీని తొలగిస్తామనడం అర్థరహితమన్నారు. ప్రార్థనామందిరాలు, ఆలయాలు ఉన్నాయని వాటిని ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇండ్లను, ఆలయాలు, ప్రార్థనా మందిరాలను తొలగిస్తే చూస్తూ ఊరుకోవడా నికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరన్నారు. ఇప్పటికైనా అధికారు లు తమ ఆలోచనను విరమించుకోవాలని ఆమె హితవు పలి కారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వినయకుమార్, ఆనందరావు, సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి నియోజకవర్గంలో విజయం సాధిస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్‌ను నాంపల్లి నియోజక వర్గం బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిసి స్వీట్ తిని పించి శుభాకాంక్షలు తెలిపారు. ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గురువారం నామినేషన్ వేస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నియోజకవర్గం లోని నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాల ని పిలుపునిచ్చారు. నాంపల్లి నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి జెండా ఎగరవేస్తామన్నారు.



ఆకర్షణీయమైన నాటకాలతో
పాఠశాల వార్షిక వేడుకలు

- క్రీక్ ప్లానెట్ స్కూల్, సీనియర్ సీడ్స్ క్యాంపస్‌లో నిర్వహణ
- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సీబీఐ జేడీ లక్ష్మినారాయణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆకర్షణీయమైన నాటకాలతో క్రీక్ ప్లానెట్ స్కూల్, సీనియర్ సీడ్స్ క్యాంపస్ రెండో వార్షిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీక్ ప్లానెట్ స్కూల్, సీఁయర్ సీడ్స్ చందానగర్ క్యాంపస్ తన 2వ వార్షిక దినోత్సవాన్ని పీజేఆర్ స్టేడియం చందానగర్‌లో జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దామరిస్ ప్రసంగంతో వార్షిక దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం విశిష్ట అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రార్థనా గీతం, ఆహ్వాన నృత్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ప్రిన్సిపాల్ దామరిస్, 2023-24 సంవత్సరానికి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. సంస్థ సాధించిన అద్భుతమైన విజయాలు వివరించారు. 3 నుంచి 5 తరగతుల విద్యార్థులు "కాస్మిక్ విజన్ 2070" అనే థీమ్‌ను వర్ణిస్తూ వారి మంత్ర ముగ్ధులను చేసే నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకర్షించారు. ప్రదర్శనలు ప్రత్యేకమైన కాస్మిక్ సెటప్‌తో ప్రపంచాన్ని చిత్రీకరించాయి. గ్రేడ్ 6 అవతార్ వేషధారణ తో మార్వెల్ గీతంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. 2023-24 సంవత్సరం పొడవునా వివిధ సీసీఏ కార్యకలాపాల్లో రాణించిన విజేతలకు రన్నరప్ రోలింగ్ ట్రోఫీలను విశిష్ట అతిథులు లక్ష్మీ నారాయణ, బొల్లినేని శీనయ్య అందజేశారు. లక్ష్మీ నారాయణ, బొల్లినేని శీనయ్య ఇద్దరూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. సాయంత్రం సీనియర్ విద్యార్థుల గ్రాండ్ ఫినాలే ప్రదర్శనతో ముగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ బొల్లినేని శీనయ్య, వైస్ చైర్మెన్ పాండు రంగాచారి, వ్యవస్థాపకుడు అండ్ఎండీ నరేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం కుత్బుల్లాపూర్ వీధి వ్యాపారుల ప్రెసిడెంట్ శాలివాహన వారి బృందంలోని సుమారు 150 మంది ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎల్లపుడు తమకు అండగా ఉంటూ ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి సమస్య పరిష్కరిస్తారని, నవంబర్ 30న జరగబోయే ఎన్నికలలో మా వీధి వ్యాపారాలు కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వివేకానంద్‌ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే కే.పి. వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరిగిందన్నారు. రెండు పర్యాయాలు ప్రజలు తనను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నారని మూడో పర్యాయం కూడా ప్రజల ఆశీర్వాదంతో గెలిచి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఎల్లప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపక్షం అనీ గుర్తుంచుకొని ప్రజలు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని అందజేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఓంకార్, వీరిశెట్టి, ఆర్. రవి, ప్రియాంకా, ఎస్. గీత, కే. కృషవేణి, డీ.రేఖ, జి. శాంతమ్మ, బి. సారికా, షేక్ బాసిత్, ఎం.డి జహాంగీర్, జి.రాజు, ఎస్.రాజు, భీమప్ప, సంగప్ప, జె. రవి, చౌహన్ శ్యామ్, గడ్డం గణేష్, కే శ్రీను.. వారి మిత్ర బృందం సుమారు 150 మంది చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పల్ల భాస్కర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సిద్ధికి, ఫిరోజ్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే సంకల్పం గొప్పది'

- నేడే ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పప్పతోల్ల విజయ రెడ్డి నామినేషన్..





నవతెలంగాణ-బంజారా హిల్స్

గురువారం 10 గంటలకు ఖైరతాబాద్ నియోజకవర్గం పప్పతోల్ల విజయ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు మహిళలు అభిమానులు విద్యార్థి నాయకులు భారీ సంఖ్యలో ఖైరతాబాద్ లైబ్రరీ బడా గణేష్ చౌరస్తాకు పెద్దఎత్తున హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం కానీ ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే సంకల్పం గొప్పదన్నారు. రాజకీయ వార సత్వం కాపాడుకోవడం నేటి సమాజంలో అనేక ఇక్కట్లతో కూడుకున్నదని ఆమె తెలిపారు. ప్రత్యేక హెూదాలు లేకుండా సమస్యల కొరకు పోరాటం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను ప్రజలు అభిమాని స్తారని ఉదాహరణ తమ తండ్రి మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత పి జనార్ధన్ రెడ్డి అని ఆమె గుర్తు చేశారు. గడిచిన పది సంవత్సరాలలో ఎన్నో అవమానాలు ఎన్నో ఇబ్బందులు కరోనా మహమ్మారిలో పూట గడవని పరిస్థితులు ఎదుర్కొన్న ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ముందుకు వెళ్లడానికి తనకు ఒక అవకాశం ఇవ్వాలని పార్టీ శ్రేణులకు ఆమె విజ్ఞప్తి చేశారు.మీ కుటుంబ సభ్యురాలిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. మీరందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలను ఆమె కోరారు.

నేడే ఎమ్మెల్యే కేపీ వివేకానంద నామినేషన్ ర్యాలీ..

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

నేడు ఉదయం 11 గంటలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెపి వివేకానంద మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శంభిపూర్ రాజుతో కలిసి సూరారం కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి సూరారం మెయిన్ రోడ్డు, షాపూర్ నగర్ మీదుగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు నామినేషన్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, డివిజన్, మున్సిపల్ శాఖ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, మహిళా నాయకురాలు, అభిమానులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

సామ సుందర్ రెడ్డికి బీఫామ్ అందజేసిన కేటీఆర్



నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గ అభ్యర్థి సామ సుందర్ రెడ్డికి తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజవర్గ ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ..వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలని సామ సుందర్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ - మీర్‌పేట్

ఎలక్షన్ కమిషన్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిషనర్ ఎ. వాణి ఆధ్వర్యంలో బుధవారం మీర్ పేట్ చౌరస్తా నుండి జిల్లెలగూడ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. నా ఓటు – నా హక్కు, నా ఓటే – నా భవిష్యత్, ప్రజాస్వామ్యానికి పునాది – ఓటు అనే నినాదాలతో ర్యాలీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. తమ ఓటుతో మంచి రాజకీయ నాయకులను ఎన్నుకునే గొప్ప అవకాశం రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో డీఆర్డీఏ పీడీ, మేప్మ పీడీ, మేప్మ ఏవో, డీయంసీ, పీయంసీ, ఆర్పీలు మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలైన నేపథ్యంలో కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు తెలంగాణ రిపబ్లికన్ పార్టీ తరపున ఎల్.బి నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేసినారు.

నవతెలంగాణ - హస్తినాపురం



మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు



నవతెలంగాణ - తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని తుర్కయంజాల్ సహకార సంఘం డైరెక్టర్ సామ సంజీవ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 7వ వార్డులో మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉందంటే కిషన్ రెడ్డి పుణ్యమే అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు.ఈ ప్రచారంలో రొక్కం ప్రభాకర్ రెడ్డి, సామ బాలకృష్ణ రెడ్డి, కనకనాల మధు తదితరులు పాల్గొన్నారు.

'మార్పు కోరుకుంటున్న మలక్ పేట్'

నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గం మార్పు కోరుకుంటుందని ఆ నియోజకవర్గం భారతీయ



జనతా పార్టీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలో స్థానిక నాయకులు గోవా రాజ్యసభ సభ్యుడు, అధ్యక్షులు సదానంద సేట్, చందు, రాజు, రాజ్ కుమార్, రాజు ముదిరాజ్, బాపు, రాజేష్ గుప్త, రేవంత్, కోటేశ్వర్ కార్యకర్తలు పార్టీ పెద్దలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.

64.8 లీటర్ల మద్యం స్వాధీనం

నవతెలంగాణ - హయత్ నగర్



హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆటో నగర్, తుర్క యంజాల్, కోహెడ రింగ్ రోడ్డు, బ్రాహ్మణ పల్లి శివారు ప్రాంతాల్లో బుధవారం దాడులు నిర్వహించారు. దీంట్లో 64.8 లీటర్ల అక్రమ మద్యం సీజ్ చేసి..ఒకరిపై కేసు నమోదు చేసినట్లు హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. సుమారుగా 77 వేల 900/–గా ఉంటుందన్నారు. సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శివారు ప్రాంతాల్లో మద్యం రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు ఔటర్ రింగురోడ్డు చుట్టూ పహారా కాస్తూ ముమ్మరంగా గస్తీ చేస్తున్నామని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వారి వద్ద నున్న బరువైన సంచులను గమనించి.. వెంటనే మా ఎక్సైజ్ అధికారులు సమాచారం చేరవేయాలని కోరారు. ఈ దాడులలో హయత్ నగర్ ఎక్సైజ్ జి. హనుమంతు, సిబ్బంది రమేష్, వీరోజీ, నాగరాజ్, సత్యనారాయణ, శేఖర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ- వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలో గుంటి జంగయ్య కాలనీలో వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి బుధవారం పలువురు సీనియర్, మహిళా నాయకులు, కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సేవాదల్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాష్ గౌడ్, గుంటి జంగయ్య కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మక్సుద్, మహిళా అధ్యక్షురాలు స్వర్ణ మాధవి తదితరులు పాల్గొన్నారు.

'పగడాల యాదయ్యను గెలిపించండి'

నవతెలంగాణ - హస్తినాపురం



పేదల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న సీపీఎం(ఐ) పార్టీ బలపరిచిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని నందనవనం సీపీఎం(ఐ) పార్టీ శాఖ కమిటీ సభ్యులు మంతని యాదయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల నేపథ్యంలో పగడాల గెలుపు కోసం నందన వనం పార్టీ శాఖ కమిటీ అహర్నిశలు కష్టపడి పని చేసి..పార్టీ విజయంలో భాగమవుతామని స్పష్టం చేశారు. సీపీఎం(ఐ) పార్టీ గెలుపుతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పూర్వవైభవం సంతరించుకోవడం ఖాయమని యాదయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

'సబితా ఇంద్రారెడ్డితోనే అభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ - బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యం అని అల్మాస్ గూడ మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజక వర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అల్మాస్ గూడ 4వ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ కాలనీల్లో మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ తిరుగు తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

'మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తది'

నవతెలంగాణ - ధూల్ పేట్



మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని గోషామహల్ నియోజకవర్గం అభ్యర్థి నంద కిషోర్ వ్యాస్ బీలాల్, కార్వాన్ నియోజక వర్గం అభ్యర్థి కృష్ణ మిత్రలు అన్నారు. బీ ఫామ్ అందుకున్న ఈ అభ్యర్థులు తుల్జా భవాని ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, కేసీఆర్ మూడో సారి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాలలో అన్ని డివిజన్ల నాయకులతో కలిసి ప్రజల్లోకి ప్రజా సంక్షేమ పథకాలను తీసుకెళ్తామ న్నారు. ప్రజలను ఐక్య పరచి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

సామ రంగారెడ్డితో కలిసి కార్పొరేటర్ ప్రచారం

నవతెలంగాణ - హయత్ నగర్



ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగా రెడ్డితో కలసి డివిజన్‌లోని రంగా నాయకుల గుట్ట, బీజేఆర్ కాలనీ, అంబేద్కర్ నగర్ బంజారా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, కార్యదర్శులు సంఘీ అశోక్, గోవిందా చారి, బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురు చేరిక

నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో బుధవారం డివిజన్ పరిధి నుంచి యువ నాయకులు వింజమూరి శ్రవణ్ రెడ్డి, జితేందర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి వారి సహచరులు సుమారు 300 మంది యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారికి కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బీజేపీలో స్నేహ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో బుధవారం స్నేహ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు సుమారు 200 మంది సభ్యులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొంత నవ కిషోర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

18

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | నవంబర్ 09 2023 | www.navatelangana.com

డీఎస్ఎస్ మెట్టుగూడా అధ్యక్షుడిగా రాజ్ కుమార్

నవతెలంగాణ-ఓయూ



దళిత సంఘర్షణ సమితి మెట్టుగూడా డివిజన్ అధ్యక్షుడుగా బందెలా రాజ్ కుమార్ నియమితులయ్యారు. డీఎస్ఎస్ నీరుడు కష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేష్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. బందెలా రాజ్ కుమార్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ పూలే , అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడుతాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నీరుడు కష్ణ, శశిరేఖ, ఘాన్సీ, కందుల శ్యామల, ముఠా కొండ స్వామి, మోహన్, సోను, నాగేష్ రజక, పద్మరావు ముదిరాజ్ పాల్గొన్నారు.



ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

నవతెలంగాణ - జూబ్లీహిల్స్.

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ తన కార్యాలయంలో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు రాజ్‌కుమార్ పటేల్, సీఎన్ రెడ్డి, దేదీప్యరావు, డివిజన్ అధ్యక్షులు సంతోష్, సంజీవ్, కష్ణ మోహన్, ప్రదీప్, అప్పు,డివిజన్ నాయకులు విజయ్ కుమార్, రామకష్ణ, నజీర్, కో ఆర్డినేటర్ విజయ్ సింహ రెడ్డి ,బసవరాజు, డాక్టర్ ఆఫ్తాబ్, జావీద్, ఫహీమ్, తదితరులు పాల్గొనారు.



ప్రధాని బీసీ సీఎం ప్రకటనను స్వాగతిస్తున్నాం


బీసీ సంఘాలు...

నవ తెలంగాణ - బంజారాహిల్స్...

ప్రధాని మోడీ రాష్ట్రంలో బీసీ అభ్యర్థిని సీఎంగా ప్రకటించడాన్ని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు స్వాగతిస్తున్నాయని పలువురు నాయకులు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిట్ల నాగేష్, గోపి, శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలలో బీసీ సీఎం అభ్యర్థిని ప్రకటించడం ఇదే మొదటసారి అని.. ఈ అవాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తామంతా స్వచ్ఛందంగా రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అన్ని జిల్లాల్లో పర్యటించి బీసీలను ఏకతాటిపై తీసుకురావడానికి కషి చేస్తామని అన్నారు. బీసీ సీఎంగా ఈటెల, బండి సంజయ్ ఇతర నాయకులు ఎవ్వరైనా సరే వారి గెలుపునకు పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ల నాగేష్, గోపి, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్,నరసింహ,పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.బీసీ డిక్లరేషన్ తుంగలో తొక్కి బీసీ సీఎం అంటే ఎట్లా అని పలువురు విలేకరుల అడిగిన ప్రశ్నలకు సమాధానంగా బీసీ సంఘాల నాయకులు.. తమకు వచ్చిన మొదటి అవకాశం అన్ని బీసీ సంఘాలనూ కలుపుకొని నేటి నుంచి జోగులాంబ అమ్మవారు ఆలయంతో ప్రారంభమయ్యే యాత్ర ఈ నెల 29 వరకు కొనసాగుతుందని తెలిపారు. బీసీలను ఏకతాటిపై తేవడమే ఈ యాత్ర ముఖ్య లక్ష్యం అన్నారు.

దర్గాలో మాగంటి గోపీనాథ్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ గురువారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా బుధవారం నాంపల్లిలోని యూసఫైన్ దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపీనాథ్ మాట్లాడుతు, అన్ని కులమతాలకు అతీతంగా ప్రజలను సమానత్వంగా చూడటమే నాయకుని లక్షణం అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని కుల మతాలవారికి సమాన అభివద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూసుఫ్ గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు సంతోష్, డివిజన్ నాయకులు నజీర్, షకీల్, సజ్జాద్, ఫహీమ్, చోటూభాయ్, జావీద్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షించే బీఆర్ఎస్‌లోకి యువత



- ఎమ్మెల్యే కిషన్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తొర్పునూరి ధనుంజయ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గుండు నాగు, నెహ్రూ నాయక్, హబీబ్ భాయ్, దస్రు, సీతారాం ,లింగాల అఖిల్ గౌడ్, కేతావత్ రామకోటి, సీతారాం, కేతావత్ నాగు, నేనావత్ తేజ, కేతావత్ రాగ్య, జబ్బా, తార్య, రాహుల్, లక్ష్మణ్ , ఇస్లావత్ బాలు, లక్ష్మణ్, నవీన్, సోమ, నారాయణ, ఎండీ అమర్ ఇలా వందమంది కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్ లోకి ఆహ్వానిస్తూ శాలువాతో సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి యువత ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను ఆకర్షించే విధంగా ఉన్నాయని, అందుకే ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి కోరుతూ స్వాగతిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించేందుకు కార్యకర్తలు మరింత పారదర్శకంగా ముందుకు సాగాలన్నారు.త్వరలో జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధికారత సాధించేందుకు ముందుకు వెల్దామని అన్నారు.

కార్వాన్ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ - ధూల్ పేట్



కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఉస్మాన్ బిన్ మహమ్మద్ అల్ హజ్రి బుధవారం కార్వాన్ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ఎంఐఎం గుండాయిజం చేస్తున్నదని ఆరోపించారు. గత ఎనిమిది మాసాలుగా లంగర్ హౌస్ డివిజన్ బాగ్దాద్ కాలనీ, పెన్షన్ పుర లో డ్రయినేజీ మురుగు ఏరులై పారుతుంది అన్నారు. ఇండ్లలోకి మురుగు చేరి, రాకపోకలకు అంతరాయం కలుగుతున్నా అధికారులకు, ప్రతినిధులకు కనిపించక పోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లంగర్ హౌస్ పార్క్, హకీమ్ బాబా దర్గా స్థలం కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం.కృషి చేస్తామన్నారు.

కార్వాన్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

- అభ్యర్థి మిత్ర కృష్ణ
- మిత్ర కృష్ణకు బీఫామ్ అందజేసిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ - ధూల్ పేట్



కార్వాన్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని నియోజకవర్గం అభ్యర్థి మిత్ర కృష్ణ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం మిత్ర కృష్ణకు బీఫామ్ అందజేశారు. దీంతో కార్వాన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు సందడి చేశారు. మిత్ర కృష్ణ కి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల నాయకులు, పార్టీ శ్రేణులు కలిసి కార్వాన్ దర్బార్ మైసమ్మ గుడిలో కలుసుకొని అమ్మవారికి మొక్కి ప్రచార కార్యక్రమం మొదలు పెడదామని మాట్లాడుకున్నారు. పార్టీ శ్రేణులు ఉత్సవాల్లో మునిగి తేలారు.

కరెంట్ కావాలా..? కాంగ్రెస్ కావాలా..?

సంగారెడ్డి అభివృద్ధి బాధ్యత తీసుకుంటా

- కర్నాటకలో కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది
- మీరేసే ఓటు ప్రభాకర్‌కు కాదు కేసీఆర్‌కు..
- సంగారెడ్డిలో భారీ రోడ్ షో
- విద్యార్థి, యువజన ఆత్మీయ సభలో మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

24 గంటలు వచ్చే కరెంట్ కావాలా.. కాలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు... పేలిపోయే మోటర్లతో ఇబ్బంది పెట్టి కరెంట్ లేకుండా చేసే కాంగ్రెస్ కావాలా.. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటేయాలని ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. బుధవారం సంగారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ గెలుపును ఆకాంక్షిస్తూ పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. కంది కింగ్స్ దాబా నుంచి సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు వేలాది మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. కేటీఆర్‌కు విద్యార్థి, యుజనులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గంజి మైదానంలో నిర్వహించిన విద్యార్థి, యువజన ఆత్మీయ సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. చింత ప్రభాకర్ గెలుపు కోసం విద్యార్థి, యువజనులు నిర్వహించిన రోడ్ షో చూస్తుంటే జోష్ కాదు.. గెలుపు జులూస్‌లా కనిపించిందన్నారు. సంగారెడ్డి ప్రజలేసే ఓటు చింత ప్రభాకర్‌కు కాదని సీఎం కేసీఆర్‌కు వేసినట్లని తెలిపారు. సంగారెడ్డికి పక్కనే 50 కి.మీ దూరంలో ఉన్న కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అక్కడ కరెంట్ పోయిందన్నారు. రైతులకు ఐదు గంటల కరెంట్ కూడా ఇవ్వట్లేదన్నారు. ఏవేవో కబుర్లు చెబుతూ ఒక్క ఛాన్స్ ఇవ్వమని కాంగ్రెసోళ్లు అడుగుతున్నారని, ఒక్కసారేమీ 11 సార్లు చాన్స్ ఇచ్చినా ప్రజలకు ఏం చేశారో తెల్వదా అని ప్రశ్నించారు. కానీ ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మైనార్టీల అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఖర్చు చేసింది కేసీఆర్ మాత్రమేనన్నారు. దేశంలో బీజేపీకి పాలనకు వ్యతిరేకంగా కేసీఆర్ పోరాడుతుంటే కాంగ్రెసోళ్లు బీజేపీకి బీఆర్ఎస్ బీటీం అంటున్నారంటే అర్థం పర్థంలేదన్నారు. కేసీఆర్ అంటే బీజేపీ, కాంగ్రెస్‌కు భయం పట్టుకుందన్నారు.

ప్రాణమున్నంత కాలం

ప్రజలతోనే ఉంటా: చింత ప్రభాకర్

బొందిలో ప్రాణమున్నంత కాలం ప్రజలతోనే ఉంటానని బీఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలో 2014లో ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యే అయ్యే అవకాశమిస్తే నియోజవకర్గ అభివృద్ధికి పాటుపడ్డానన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల మధ్యనే ఉంటూ సేవ చేశానన్నారు. నాకు ఆరోగ్యం బాగలేకపోతే ప్రజలు, మహిళలు చేసిన ప్రార్థనలు, ఇచ్చిన దీవనల వల్లనే మీ మధ్యలో ఉండగలుగుతున్నానని ఉద్వేగ భరితంగా చెప్పారు. నియోజకవర్గంలో ఐటీ హబ్, సంగారెడ్డి వరకు మెట్రో లైన్ కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీఓ మాజీ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, నియోజకవర్గ సమన్వయ కర్త పట్నం మాణిక్యం, సీడీపీ చైర్మెన్ కాసర్ల బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రవి, వైస్ చైర్‌పర్సన్ లతా విజయేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఫ్లిప్ కార్ట్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవం

నవతెలంగాణ - హైదరాబాద్

ఫ్లిప్ కార్ట్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవ్ అక్టోబర్ 25 నుండి నవంబర్ 12 వరకూ మొత్తం 26 స్టోర్లో ఫ్లిప్కార్ట్ హెూల్సేల్ యాప్లో అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు స్తానిక ఎయిర్ బైపాస్ రోడ్ లో ఉన్న సంస్థ కార్యాల యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. బోలో ఫైదే కి బోలి అనే ట్యాగ్ లైన్ తమ ట్యాగ్ లైను అనుగుణంగా, దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈ సీజన్లో అతిపెద్ద డీల్లను అందిస్తుందన్నారు. ఈ సంవత్స రం,గృహ,వంటగది ఉపకరణాలు, బహుమతి, పండుగ అలంకరణ వస్తువులు వంటి కొత్తగా ప్రారంభించ బడిన కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించింది. పండుగ ఉల్లాసాన్ని మరింత పెంచేందుకు, రోజువారీ ఫ్లాష్ డీల్లలు ప్లాన్ చేసినట్టు వెల్లడించారు. ఇందులో బ్రాండ్ల సభ్యులకు 2 కిలోల చక్కెర, అదనంగా, కిరాణా సభ్యులు లక్కీ డ్రా ఆఫర్లో భాగంగా సరికొత్త మహీంద్రా థార్, మొబైల్ ఫోన్లు, బంగారం, వెండి నాణేలతో సహా అద్భుతమైన బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంటుందన్నారు.

మానవ అక్రమ రవాణాపై ఎన్ఐఏ దాడులు

- పది రాష్ట్రాల్లో 44 మంది అరెస్టు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

పది రాష్ట్రాల్లో ఎన్ఐఏ అధికారులు హ్యూమన్ ట్రాఫికర్స్‌పై ఏక కాలంలో మెరుపుదాడులను నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 44 మంది మానవ అక్రమ రవాణాదారులను అధికారులు అరెస్టు చేశారు. ఈ దాడుల్లో స్థానిక పోలీసులతో పాటు సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ అధికారులు కూడా ఎన్ఐఏకు సహకరించారు. ఎన్ఐఏ తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో భారత్-బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దుల మీదుగా హ్యూమన్ ట్రాఫికర్స్ రోహింగ్యాలతో కలిసి మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్టు త్రిపురలో కేసు నమోదైంది. ఇటువంటి కేసులే గతంలో కర్నాటక, తమిళనాడు, కేంద్రపాలిత ప్రాంతం జమ్ముకాశ్మీర్‌లో సైతం నమోదయ్యాయి.

వెంకటేశ్వర వాక్స్ మై కార్‌తో జతకట్టిన టర్టిల్ వాక్స్ ఇండియా

నవతెలంగాణ - హైదరాబాద్

టర్టిల్ వాక్స్, ఇంక్., అవార్డు గెలుచుకున్న చికాగోకు చెందిన కార్ కేర్ కంపెనీ, శ్రీ వెంటేశ్వరాస్ వాక్స్ మై కార్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళంలో మరో కో-బ్రాండెడ్ కార్-కేర్ స్టూడియోను ప్రారంభించ నున్నట్లు ప్రకటించింది. 26, పెద్దపాడు రోడ్, వీరన షెడ్ దగ్గర, శ్రీకాకుళం వద్ద ఉంది. అల్ట్రా-ఆధునిక ట్యూర్టి వ్యాక్స్ డిటైలింగ్ టెక్నాలజీలు మరియు అధిక అర్హత కలిగిన మరియు శిక్షణ పొందిన సేవా సిబ్బందితో ట్యూర్టి వ్యాక్స్ కార్ కేర్ స్టూడియో కార్ ఔత్సాహికుల వ్యక్తిగతీకరించిన అభిరుచికి అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించబడిన కార్ డిటైలింగ్ సర్వీస్లు మరియు ఉత్పత్తులని అందిస్తుంది. ఈ విషయమై టర్టిల్ వాక్స్ కార్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సాజన్ మురళి పురవంగర మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ నుండి కార్ కేర్ పట్ల పెరుగుతున్న ఆసక్తిని గమనించాము. శ్రీకాకుళంలో ఇక్కడ మరొక కార్ కేర్ స్టూడియోను ప్రారంభించాలని నిర్ణయించుకున్నాము. ఈ సరికొత్త స్టూడియోతో, మేము రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ప్రీమియం నాణ్యత గల కారు డిటైలింగ్ సర్వీస్ను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. అందుబాటులో ఉన్న ఏకైక డిఐఎఫ్ఎం సేవలను అనుభవించడానికి అతిపెద్ద శ్రేణి వర్గాలు మరియు ఉత్పత్తులను కలిగి ఉన్నందుకు బ్రాండ్ గర్విస్తోంది.

కాళేశ్వరంపై ఎరక్కపోయి ఇరుక్కున్న కిషన్‌రెడ్డి

- సీబీఐ మాజీ డైరెక్టర్ వ్యాఖ్యలతో సాగునీటి శాఖలో ఆందోళన



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టు కాళేశ్వరం ఎత్తిపోతలపై దేశవ్యాప్తంగా చర్చోపచర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత రెండు వారాలుగా ప్రాజెక్టు వైఫల్యానికి మీరంటే మీరే కారణమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపైమరొకరు అరోపణలు, విమర్శలు చేసుకుంటున్న విషయమూ విదితమే. ఈనేపథ్యంలో కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి ఇటీవల తరచుగా రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తే సీబీఐతో విచారణ జరిస్తామంటూ జపంచేస్తున్నారు.

గత వారం రోజుల నుంచి సదరు మంత్రి ఇదే పాట పాడుతున్నారు. కాగా బుధవారం ఢిల్లీలో ఇదే రకమైన వ్యాఖ్యలు చేశారు. 'కేసీఆర్ అంగీకరిస్తే రెండు గంటల్లోనే కాళేశ్వరంపై కేంద్రం, సీబీఐ విచారణ జరుపుతుందంటూ' పాత పాటనే మళ్లీ కొనసాగించారు. ఈసారీ స్పందన మాత్రం విభిన్నంగా వచ్చింది. దీనికి ఏకంగా సీబీఐ మాజీ డైరెక్టర్ నాగేశ్వరరావు స్పందిస్తూ ' కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి అవసరం లేదనీ, కేంద్రమే నేరుగా జరపొచ్చని' వ్యాఖ్యానించారు. కేంద్ర జలశక్తి శాఖే సీబీఐ విచారణను కోరవచ్చని నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. కేంద్రానికి చెందిన 10 ఏజెన్సీలే కాళేశ్వరానికి అనుమతులిచ్చాయని గుర్తు చేశారు. ఈనేపథ్యంలో కేంద్రమే సీబీఐని విచారణకు ఆదేశించవచ్చన్నారు. అవినీతి నిరోధక చట్టం 17(ఎ) ప్రచారం కేంద్ర జలశక్తి శాఖ సీబీఐ విచారణను కోరవచ్చన్నారు. దీనికి కేసీఆర్ సర్కారు అనుమతి అవసరం లేదని అభిప్రాయపడ్డారు.సీబీఐ విచారణలో రాష్ట్రప్రభుత్వ అధికారులు నిందితులుగా తేలితే అప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ అనుమతి అవసరం ఉంటుందని గుర్తు చేశారు. దీంతో కిషన్‌రెడ్డి ఎర్కపోయి ఇర్కునట్టయిందని బీజేపీ శ్రేణులు చెబుతున్నాయి.కేంద్ర మంత్రి నీళ్లుమింగే పరిస్థితులు ఏర్పడ్డాయని అంటున్నారు. నాగేశ్వర్‌రావు కామెంట్లు రాష్ట్ర సాగునీటి శాఖలోనూ ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. నిజంగానే కేంద్ర ప్రభుత్వం ఆదేశిస్తే తమ పరిస్థితి ఎంటనే ఆందోళనలో వారున్నారు. ఏకంగా సీబీఐ మాజీ డైరెక్టరు చేసిన వ్యాఖ్యలతో ఒకింత టెన్షన్‌కు గురవుతున్నట్టు సమాచారం. ఇటు కేంద్ర జలశక్తి శాఖ, సీడబ్ల్యూసీ, ఎన్‌డిఎస్‌ఏ అధికారులే ఆలోచన చేసే అవకాశాలున్నాయి.

సవాళ్లను ఎదుర్కోవాలి

- ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎంజీయూ 3వ స్నాతకోత్సవంలో గవర్నర్ డా.తమిళిసై
- పండుగలా స్నాతకోత్సవం



నవతెలంగాణ - నార్కట్‌పల్లి

సవాళ్లను ఎదుర్కొంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గవర్నర్ డా.తమిళిసై సౌందరరాజన్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నల్లగొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ 3వ స్నాతకోత్సవం నిర్వహించారు. గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ఎస్.రామచంద్రం విద్యార్థులకు పీహెచ్‌డీ డిగ్రీలు, బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. కలుపుగోలుతనం, సమానత్వం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా.. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రాణించాలని సూచించారు. మెరుగైన అభ్యాసం, భాగస్వామ్యం కోసం పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్ అయిన ఛాన్సలర్స్ కనెక్ట్‌ను స్వీకరించాలన్నారు. సవాలుతో కూడిన పరిస్థితుల్లోనూ సానుకూలతను కొనసాగించాలని చెప్పారు.

రూ.90 కోట్లతో యూనివర్సిటీ అభివృద్ధి చేశాం : వైస్ ఛాన్సలర్ ఆచార్య గోపాల్ రెడ్డి

2007లో ప్రారంభమైన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని 90 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివద్ధి చేసుకున్నామని వైస్ ఛాన్సలర్ ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు. స్నాతకోత్సవం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరాల్లో విశ్వవిద్యాలయంలో జరిగిన అభివృద్ధి, సాధించిన విజయాలను వివరించారు. 2018 -19, 2019 20, 2020 -21 విద్యా సంవత్సరాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిగ్రీలను అందజేశారు. మొత్తం 17 మంది విద్యార్థులు డాక్టరేట్ పట్టాను, 40 మంది విద్యార్థులు బంగారు పథకాలను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్.రామచంద్రం మాట్లాడుతూ.. నైతిక స్పృహతో కూడిన సమాజాన్ని నిర్మించాలన్నారు.

అంతకు ముందు గవర్నర్‌కు ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్టర్ అల్వాల రవి, కలెక్టర్ కర్మన్, నల్లగొండ ఎస్పీ కె.అపూర్వరావు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య లక్ష్మీకాంత రాథోడ్, ఎంజీయూ పూర్వ రిజిస్ట్రార్లు ఆచార్య కట్ట ముత్యంరెడ్డి, ఆచార్య ఎం.యాదగిరి, ఆచార్య తుమ్మ కృష్ణారావు, ప్రిన్సిపాల్ డా. అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

సొంత జాగా ఉన్నోళ్లకు రూ.10 లక్షల సాయం

- విద్యావైద్యం ఉచితంగా అందిస్తాం
- ఉపాధి హామీ పనిదినాలు 200, వేతనం రూ.600కు పెంపు
- ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ
- పంట పెట్టుబడి సహాయం రూ.20 వేలు
- సీపీఐ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సొంత ఇంటి జాగా ఉన్నోళ్లకు గృహ నిర్మానానికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేయనున్నట్టు సీపీఐ రాష్ట్ర సమితి ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో గతంలో మాదిరిగా మధ్య తరగతి ప్రజలకు హౌజింగ్ బోర్డు ద్వారా నెల వాయిదాలతో ఇండ్ల నిర్మాణం చేపడతామని తెలిపింది. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇస్తామని పేర్కొంది. బుధవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో సీపీఐ జాతీయ కార్యదర్శులు కె నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి పోటీ చేస్తున్నాయని ప్రకటించింది. రాబోయే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఎన్నికల ప్రణాళిక అమలుకు కృషి చేస్తామని పేర్కొంది. బీఆర్ఎస్ హయాంలో అణచివేయబడిన ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను తక్షణమే పునరుద్ధరించాలని తెలిపింది. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉంటూ ఎన్నికల ప్రణాళిక అమలుకు సలహా, సూచనల స్వీకరణకు తెలంగాణ స్టేట్ కన్సల్టేటివ్, అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని సూచించింది. ప్రజాస్వామిక ఉద్యమాల అణచివేతలో భాగంగా బనాయించిన అక్రమ కేసులను ఎత్తేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, కలవేణి శంకర్, పశ్యపద్మ, బాలనర్సింహా, హేమంత్‌కుమార్, ఈటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు

- అర్హులైన పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు గృహాలకు ఉచిత కరెంటు
- విద్యుత్ బిల్లుల్లో అవలంబిస్తున్న అశాస్త్రీయమైన నాన్‌టెలిస్కోపిక్ విధానం రద్దు
- రైతుకు పట్ట పెట్టుబడి సహాయం ఎకరాకు రూ.20 వేలు
- విద్యావైద్యం ఉచితంగా అందించుట
- కేరళ తరహాలో రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీ ధరలపై 13 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ
- సెప్టెంబర్ 17ను కర్నాటక, మహారాష్ట్ర తరహాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా ఉత్సవాలు
- ఆర్వో చట్టాన్ని సవరించి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించి పట్టాలివ్వడం
- అన్యాక్రాంతమైన గిరిజన అసైన్డ్ భూములను తిరిగి ఇప్పించుట
- పోడు సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులందరికీ అటవీ హక్కుల చట్టం అమలు, హక్కు పత్రాలు అందజేయుట
- ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ
- భూ నిర్వాసితులకు 2013 చట్టం అమలు
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలకు, అవినీతికి బాధ్యులైన వారిపై నిర్ణీత కాలవ్యవధిలో చట్టపరమైన కఠిన చర్యలు
- ప్రభుత్వ రంగాన్ని కాపాడాలి. అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం రూ.26 వేలు ఇవ్వాలి.
- కొత్త ప్రభుత్వం ఏర్పడి ఆర్నెల్లలోగా మెగా డీఎస్సీ నిర్వహించి అవసరమున్న 20 వేల ఉపాధ్యాయుల నియామకం
- విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర ఖాళీల భర్తీ
- ఏటా నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రభుత్వ ఖాళీల భర్తీకి ప్రత్యేక ఉద్యోగాల క్యాలెండర్
- పట్టణ ఉపాధి హామీ పథకం ఏర్పాటు
- బీసీ సబ్‌ప్లాన్ రూపొందించుట
- ఒకేసారి రూ.రెండు లక్షల వరకు పంట రుణాలు మాఫీ
- ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించడం
- అటవీ హక్కుల చట్టంలో గిరిజనులతోపాటు ఆ ప్రాంత పేదలకు హక్కులు
- పోడు వ్యవసాయం చేసుకుంటున్న దళితులకు పట్టాలు
- భృతి పథకం ద్వారా నెలకు రూ.5 వేలు అందజేయుట
- రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయింపు
- ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టం
- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు.

కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు

- తొలగించబడిన 26 బీసీ కులాల పోరాట సమితి

కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు పూర్తి మద్దతు ఇస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు అళ్ల రామకృష్ణ ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డిని ఆ సంఘం ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన అత్యంత వెనుకబడిన 26 బీసీ కులాలను సీఎం కేసీఆర్ వివక్షపూరితంగా బీసీ జాబితా నుంచి తొలగించి అన్యాయం చేశారని అన్నారు. దీంతో విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోయామని చెప్పారు. బీసీల హక్కులను కాలరాసి దగా చేసిన బీఆర్ఎస్‌ను ఓడిస్తామన్నారు. అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ వెంటనే తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేరుస్తామంటూ హామీ ఇచ్చిందని అన్నారు. అందుకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించామన్నారు. చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన 26 బీసీ కులాలను తొలగించడం దారుణమన్నారు. తిరిగి చేర్చడానికి ఎన్నికల తర్వాత ఏర్పడే నూతన ప్రభుత్వంపై సీపీఐ ఒత్తిడి తెస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి పివివి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎంఆర్‌కె రెడ్డి, చొల్లంగి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి చిత్తూరు వేణు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు జె వెంకటేశ్వర్ రావు, మురళీధర్, టి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

కులగణనే వద్దన్న ప్రధాని..

బీసీని సీఎం చేస్తారా?

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగసభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ "బీజేపీని గెలిపిస్తే తెలంగాణకు బీసీని ముఖ్యమంత్రి"గా చేస్తామంటూ ప్రకటించడం ప్రజలను మోసగించడమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2021లో జరపాల్సిన జనాభా లెక్కల సేకరణను వాయిదా వేయడమే కాకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులగణనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని పేర్కొన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపైన, మహిళలపైన దాడులు జరగని రోజు లేదని విమర్శించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లో అత్యధికులు వారేనని తెలిపారు. 2014లో ఆకలి సూచీలో 125 దేశాల్లో 104వ దేశంగా ఉన్న భారతదేశం నేడు 111వ స్థానానికి దిగజారిందని పేర్కొన్నారు. దేశంలో పెద్దఎత్తున పేదలు ఆకలికి గురవుతుండగా, వారి సమస్యకు సమూల పరిష్కారం చూపడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని తెలిపారు. తెలంగాణలో వెట్టిచాకిరీ నిర్మూలన కోసం సాగిన సాయుధ పోరాటంతోపాటు, కొమరం భీం ఇచ్చిన 'జల్ జంగల్ జమీన్' నినాదాన్ని అమలు చేస్తామంటూ ఇదే సభలో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలను వారి ఖాతాలో వేసుకుని ఎన్నికల సందర్భంగా ఓటర్లను మభ్య పెట్టడానికి తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధికారాలను కల్పిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తాననే ప్రధాని మోడీ మోసపు ఉపన్యాసాన్ని విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలని కోరారు.

తుమ్మల ఇంటిలో పోలీసుల సోదాలు



నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఇంట్లో బుధవారం ఉదయం ఖమ్మంరూరల్ పోలీసులు సోదాలు నిర్వహించారు. పోలీసులతో పాటు కొందరు రెవెన్యూ అధికారులు కూడా సోదాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 35 వేల బోగస్ ఓట్లను చేర్పించారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పై తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మంత్రి అజయ్ సూచన మేరకు కలెక్టర్, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు బోగస్ ఓట్లను చేర్పించారని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఎన్నికల అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆ ఫిర్యాదులో తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తావించారు. ఈ ఫిర్యాదు చేసిన రెండు రోజుల్లోనే తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బుధవారం ఉదయం తుమ్మల తన నివాసం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన తర్వాత పోలీసులు తుమ్మల ఇంట్లోకి వచ్చారు. ఆ సమయంలో ఇంట్లో తుమ్మల భార్యతో పాటు కొందరు అనుచరులు ఉన్నారు. మరోవైపు తుమ్మల నివాసంలో సోదాలపై కాంగ్రెస్ శ్రేణులు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ పార్టీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు.

మూవ్ విత్ స్వాగ్ ప్రచారం కోసం బ్రాండ్ ఫిల్మ్‌లను ఆవిష్కరించిన క్యాంపస్

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ స్పోర్ట్స్ మరియు అథ్లీజర్ ఫుట్‌వేర్ బ్రాండ్‌లలో ఒకటైన క్యాంపస్ యాక్టివ్‌వేర్ తమ సరికొత్త బ్రాండ్ ఫిల్మ్‌లను 'మూవ్ విత్ స్వాగ్' ప్రచారం కోసం ఆవిష్కరించింది. ఈ స్టార్-స్టడెడ్ బ్రాండ్ ఫిల్మ్‌లలో హిప్-హాప్ సంచలనం, కింగ్ మరియు ప్రఖ్యాత నటి సోనమ్ బజ్వా క్యాంపస్‌లు, నైట్రోఫ్లై, నైట్రోబూస్ట్ మరియు ఎయిర్ క్యాప్సూల్‌తో సహా క్యాంపస్ యొక్క ప్రత్యేకమైన పాదరక్షల కలెక్షన్లను ప్రదర్శిస్తున్నారు. ఈ ప్రచారం యొక్క సిగ్నేచర్ ట్యాగ్‌లైన్, మూవ్ విత్ స్వాగ్ (#MoveWithSwag), విభిన్న అవసరాలను తీర్చే వైవిధ్యమైన పాదరక్షలను అందించడంలో క్యాంపస్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, తద్వారా ప్రతి సందర్భంలోనూ వారి ఫ్యాషన్ గేమ్‌ను ఎలివేట్ చేయడానికి వ్యక్తులను శక్తివంతం చేస్తుంది. క్యాంపస్ యాక్టివ్‌వేర్ పరిపూర్ణమైన ఫ్యాషన్‌ని మించినది, వారి శ్రేణి ఆకర్షణీయమైన, సాంకేతికంగా అధునాతన పాదరక్షల కలెక్షన్లతో అత్యంత సౌకర్యవంతమైన అనుభవాన్ని అందిస్తుంది.

పెండింగ్ డీఏల విడుదలకు అనుమతివ్వండి



- సీఈవో వికాస్‌రాజ్‌కు టీఎన్జీవో వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల విడుదలకు అనుమతి ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌ను టీఎన్జీవో కేంద్ర సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌ను బుధవారం హైదరాబాద్‌లో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదురుచూస్తున్న మూడు డీఏల విడుదల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్ హుస్సేనీ, కేంద్రసంఘ ప్రతినిధి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ఇవ్వాళో..రేపో జైలుకు కవిత

- లిక్కర్ స్కామ్, అవినీతిలో కేసీఆర్ సర్కారు
- కేంద్ర మంత్రి అశ్విన్ కుమార్ చౌబే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లిక్కర్ స్కామ్‌లో, అవినీతిలో కేసీఆర్ సర్కారు కూరుకుపోయిందనీ, ఆయన కూతురు కవిత ఇవ్వాళో..రేపో జైలుకెళ్లడం ఖాయమని కేంద్ర మంత్రి అశ్విన్ కుమార్ చౌబే చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేజ్రీవాల్, కేసీఆర్ ఇద్దరూ కలిసి ప్రజల్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. బీసీ సీఎం చేస్తామని ప్రధాని హామీనిచ్చారనీ, బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. గోవా ఎన్నికల్లో కేజ్రీవాల్ రూ.100 కోట్ల అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణలో మిషన్ భగీరథ పథకంలో పెద్ద కమీషన్లు తీసుకున్నారని విమర్శించారు.

అరె కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలి

- ప్రధాని మోడీకి వినతి



హైదరాబాద్. ఆరె కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలని ప్రధాని మోడీని ఆ సంఘం అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ ప్రధాని మోడీని కోరారు. మోదీ గర్జనకు నగరానికి విచ్చేసిన సందర్భంగా ఎల్బీ స్టేడియంలో ప్రధానిని కలిసి వివరించినట్టు చెట్టిపల్లి శివాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ కులం రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉన్నప్పటికి కేంద్రంలో ఓబీసీ జాబితాలో లేకపోవడంతో అన్యాయానికి గురవుతున్నాం అని ప్రధానికి తెలిపారు. దీనిపై ప్రధాని స్పందించి త్వరలోనే మీ సమస్య పరిష్కారమవుతుందని హామీ ఇచ్చినట్టు తెలిపారు.